# కరీంనగర్ వార్త

బుధవారం 30, నవంబర్ 2022 | 16 పేజీలు


## మన ఊరు - మనబడి తో రూపురేఖలు మారుతున్నాయి



16లో...

## ఆల్కలైన్ వాటర్ పేరిట..
# అంతా మోసం

**కోనరావుపేట,ప్రభాతవార్త:** వైద్య రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు కరోనాకు మందు కనిపెట్టలేని పరిస్థితి. అలాంటిది ఎన్నో ఏళ్లుగా మానవులకు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపెడుతున్నప్పటికి వాటికి శాశ్వత వైద్య పరిష్కారాన్ని శాస్త్రజ్ఞులు చూపెట్టలేకపోయారు. అలాంటిది ఆన్‌లైన్‌లో దొరికే అల్కలైన్ వాటర్ మిషన్ నుంచి వచ్చే అల్కలైన్ నీళ్లు తాగితే బీపీ, షుగర్, క్యాన్సర్, కీళ్ల నొప్పులు,శ్వాస కోశ వ్యాధులు, ఆఖరుకు కరోనా వచ్చినప్పటికి నయం అవుతుందనీ మాయమాటలు చెబుతూ లక్షలు గడిస్తున్నారు. అయితే కేవలం నీళ్లతో వ్యాధులు దూరమవుతుంటే ఇంతా పెద్ద కార్పొరేట్ ఆస్పత్రులు, వైద్య కళాశాలు, వైద్య రంగ శాస్త్రవేత్తలు, వైద్యులు ఎందుకు, కేవలం ఈ నీళ్లు తాగితే సరిపోతది కాదా అనే అనుమానాలకు తావిస్తుంది.



2 లో..



- ప్రజల ప్రాణాలతో చెలగాటమడుతున్న వ్యాపారం
- గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న గొలుసు కట్టు వ్యాపారం
- లక్షలు గుల్ల చేసుకుంటున్న అమాయకులు
- బలవంతంగా నీళ్ల శుద్ధి మిషన్‌లను అంటగడుతున్న వ్యాపారులు
- చోద్యం చూస్తున్న పోలీసులు
- ప్రజలు మోసపోవద్దంటున్న వైద్యులు



2 లో..

## జిల్లాను అభివృద్ధిలో
# ముందు వరుసలో నిలుపుతా

- సొంత జాగాలో ఇండ్ల నిర్మాణం కోసం మూడు లక్షలు
- జిల్లా అభివృద్ధి ప్రగతి నివేదికలు విడుదల చేస్తాం
- డబుల్ బెడ్‌రూం ఇండ్లను పారదర్శకంగా కేటాయిస్తాం
- పాఠశాలల్లో పురోగతిలో ఉన్న పనులను సంక్రాంతిలోగా పూర్తి చేయాలి
- రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు
- డబుల్ బెడ్రూం ఇండ్లు, మన ఊరు మనబడిపై సమీక్ష

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే రాజన్న సిరిసిల్ల జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో నిలుపుతానని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు వెల్లడించారు. మంగళవారం ఆకస్మికంగా జిల్లాలో మంత్రి పర్యటించారు. కలెక్టరేట్‌లోని ఐడిఓసిలో డబుల్ బెడ్రూం ఇండ్లు, మన ఊరు మనబడి కార్యక్రమం తదితర వాటిపై సంబంధిత అధికారులతో మంత్రి కేటీఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన మొత్తం 6,886 డబుల్ బెడ్రూం ఇండ్లలో 3,952 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కాగా వాటిలో 3,447 ఇండ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. వీటిలో ఇప్పటికే 1394 ఇండ్లను పంపిణీ చేశామని ఇంకా 1746 ఇండ్లు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంత్రికి వివరించారు.

## నూతన సమీకృత కలెక్టరేట్‌ను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్



2లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రస్తుత కలెక్టరేట్‌కు సమీపంలో నిర్మించిన నూతన సమీకృత కలెక్టరేట్ భవనంను కలెక్టర్ జి.రవి మంగళవారం పరిశీలించారు. త్వరలోనే సిఎం కేసీఆర్ నూతన ఐడిఓసిని ప్రారంభించే అవకాశం ఉన్న నేపథ్యంలో కలెక్టర్ భవన సముదాయాన్ని నిశితంగా పరిశీలించారు. విశాలమైన ప్రాంగణంతో కూడిన కలెక్టరేట్ ఆవరణంతో పాటు కార్యాలయంల్లోని వివిధ విభాగాలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

## రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం నిర్మాణ పనులు
# సకాలంలో పూర్తిచేయాలి



16 లో..

**- మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేయాలనీ రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం నూతనంగా నిర్మిస్తున్న రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ తో కలసి, మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు.

# జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతా

మొదటి పేజీ తరువాయి...

పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇండ్లను అర్హులకు కేటాయించాలని రాజకీయ పార్టీలకు అతీతంగా అత్యంత నిరుపేదలకు మాత్రమే డుబల్ బెడ్రూం ఇండ్లను అందించాలని మంత్రి చెప్పారు. ఇంకా ప్రారంబం కాని ఇండ్లను గ్రౌండ్ అయ్యేలా చూడాల్సి న బాద్యత సంబందిత సర్పంచ్‌లు, ఎంపిటిసీ, జడ్పీటిసీ, ఎంపిపిలదేనని మంత్రి స్పష్టం చేశారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో మొదటి విడతలో జిల్లాలో 172 పాఠశాలల్లో అవసరమైన పనులను చేపట్టామని పనులు వివిద దశల్లో ఉన్నట్లు తెలిపారు. పురోగతిలో ఉన్న పనులను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాదించుకున్న తరువాత జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మిగతా జిల్లాల కంటే దీటుగా రాజన్న సిరిసిల్ల జిల్లాను ముందు వరుసలో నిలుపుతానని తెలిపారు. ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, సంక్షేమ రంగాలలో దేశానికే తలమానికంగా జిల్లా నిలుస్తుందన్నారు. ఈ రంగాల ప్రగతిని ప్రజలకు తెలియజేసేందుకు ప్రత్యేకంగా ప్రగతి నివేదికలను జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో సిద్ధం చేసి రాబోయే మాసాంతంలోగా ఒక్కో రంగానికి సంబందించి ఆ రంగాల ప్రగతీని జిల్లాలో ఎంపిక చేసిన మండలంలో ప్రత్యేకంగా వేలాది మందితో సమావేశాలు నిర్వహించి ప్రతి వ్యక్తికి ప్రగతి నివేదిక కాపీలను అందజేస్తామని మంత్రి తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు 200 గురుకులాలు మాత్రమే ఉన్నాయని ప్రస్తుతం వెయ్యి గురుకులాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సొంత జాగాల్లో ఇండ్లు నిర్మించుకునేందుకు త్వరలో ప్రభుత్వం మూడు లక్షల రూపాయలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖిమ్యానాయక్, ఆర్‌డిఓలు శ్రీనివాసరావు, పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్‌లు సమ్మయ్య, అన్వేష్, కార్య నిర్వాహక ఇంజనీర్‌లు శ్రీనివాస్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అల్కలైన్ వాటర్ పేరిట అంతా మోసం

మొదటి పేజీ తరువాయి...



ప్రజలను ఎలాగైనా మోసం చేయాలనే ఉద్ధేశ్యంతోనే ఏదో ఒక రూపంలో ఇలా గొలుసు కట్టు వ్యాపారాలు మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఆన్‌లైన్‌లో తక్కువగా ధరకు అల్కలైన్ మిషన్ తీసుకవచ్చి, దానిని రూ. లక్షల్లో అమ్మకాలు చేపడుతున్నారు. కోనరావుపేట మండలంలో ఈ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఈజీగా మనీ సంపాదించాలనే అత్యాశతో ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారు. నయం కాని వ్యాధుల పేరు చెప్పి, ప్రజలను మభ్యపెడుతూ వ్యాపారం చేస్తున్నారు. ప్రతి రంగం నుంచి ఈ వ్యాపారం చేసేందుకు ముందుకు వచ్చారు. ఉదయాన్నే పల్లెల మీద పడి, కాంజన్ వాటర్ మిషన్ తీసుకుంటే మీలో ఉన్న దీర్ఘ వ్యాధులన్నీ దూరం కావడమే కాకుండ, ఇంటి దగ్గరే ఈజీగా డబ్బులు సంపాదించవచ్చనే కల్లిబొల్లి మాటలు చెప్పి బుట్టలో వేసుకుంటున్నారు. దీంతో వారికే తెలియకుండా వ్యాపారంలో దింపుతున్నారు. కోనరావుపేట మండలంతో పాటు చుట్టూ పక్కలా మండలాల్లో కూడా ‘ మూడు మిషన్‌లు, ఆరు లక్షలు’ అన్న చందంగా గొలుసు కట్టు వ్యాపారం సాగుతోంది. ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా జోరుగా సాగుతున్న పోలీసులు మాత్రం చోద్యం చూస్తున్నారు. గతంలో క్వాంటం, ఆసీఎం, బీట్ కమ్ లాంటి గొలుసు కట్టు వ్యాపారం చేయగా, వాటి పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. తిరిగి అదే తరహాలో కంజన్ అల్కలైన్ వాటర్ మిషన్‌ను తీసుకునేందుకు దాదాపు రూ.2 లక్షల 50 వేలకు పైగా చెల్లిస్తే, ఆన్‌లైన్‌లో ఆ మిషన్ వస్తుంది. దీంతో ఆ మీషన్ కోసం ఆర్డర్ రావడంతో అంతకంటే ముందు కొనుగోలు చేసిన వినియోగదారులకు సైతం కమిషన్ డబ్బులు వారి ఖాతాలో జమా అవుతాయి. ఇలా ఎంత మంది అల్కలైన్ మిషన్‌లు కొనుగోలు చేస్తే అన్ని కమిషన్ డబ్బులు వారి వారి ఖాతాలో జమా అవుతున్నాయి. అదేవిధంగా ఈ మిషన్‌కు పోటిగా తక్కువ ధరలో మరికొన్ని అల్కలైన్ మిషన్‌లు మార్కెట్‌లోకి వచ్చాయి. వాటి ధర రూ. 20 వేలు, రూ. 6 వేల తక్కువ ధరలతో మధ్య తరగతి కుటుంబాలకు ఎరవేసేందుకు వచ్చాయి. ఇక్కడ వ్యాపారం చేసుకుంటే ఏమి కాదు, కానీ బలవంతంగా అల్కలైన్ మిషన్‌లు అంట గట్టడంతో రూ. లక్షలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారు. మరికొందరు వ్యాపారులైతే వారితో పని ఉన్న వ్యక్తులను బెదిరింపులకు గురిచేసి మరి అల్కలైన్ మిషన్ అప్పగిస్తున్నారు. ఒక అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి వద్దనీ వారించిన, ఇంట్లో అల్కలైన్ మిషన్ ఫిటింగ్ చేసినట్లు సమాచారం. లక్షల రూపాయాలు తాను చెల్లించలేనని వారించినప్పటికి, వినకుండా బెదిరింపులకు పాల్పడినట్లు సమాచారం. కొన్ని ప్రభుత్వ శాఖల్లో కూడా ఇలాంటి వ్యాపారం సాగిస్తున్నారు. అధికారులు కింద పని చేసే సిబ్బందికి సైతం అల్కలైన్‌ల పేరిట అంటగట్టే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. మొదట వ్యాపారం చేసిన సభ్యులకు దండిగానే లాభం వచ్చినప్పుటికి, చివరికి చేరే సభ్యులకు మాత్రం ఇబ్బందులు తప్పవని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ వ్యాపారం పై పోలీసులు నజర్ పెట్టి, అమాయక ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, వ్యాపారం చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు..: శ్రీలత, సీఐ చందుర్తి**




స్వచ్ఛందంగా వినియోగదారులు మిషన్ కొనుగోలు చేస్తే ఏమికాదు. కానీ వారిని ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. గొలుసు కట్టు వ్యాపారం పై తన దృష్టికి రాలేదు. వస్తే వాటి పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. ఇలాంటి వాటిని కొనుగోలు చేసే ముందుకు వినియోగదారులు ఆలోచన చేయాలి. గొలుసు కట్టు వ్యాపారం పైపు నిషేదం ఉందని, దానిని కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

**నీళ్లతో వ్యాధులు దూరం కావు..: సుమన్ మోహన్‌రావు, జిల్లా వైద్యాధికారి రాజన్న సిరిసిల్ల జిల్లా**



వైద్యరంగలో మార్పులు వస్తున్న తరుణంలో కరోనా మహమ్మారికి ఇప్పుటి వరకు మందు కనిపెట్టలేదు. వేల ఏళ్ల కొద్ది ఉన్న దీర్ఘకాలిక వ్యాధులు నీళ్లతో దూరం అవుతాయంటే నమ్మవద్దు. మనిషి జీవన ప్రమాణాలు పాటించినప్పుడే వ్యాధులకు దూరంగా ఉంటారు. అల్కలైన్ నీళ్ల మిషన్ తీసుకోవాలని తన వద్దకు కూడా వచ్చారు, కానీ వారిని వెనక్కి పంపడం జరిగింది. ఇదంతా ప్రజలు నమ్మొద్దు. కొందరైతే మందులు కూడా వేసుకోకుండా ఈ నీళ్ల తాగుతున్నారని, అలాంటి పనులు చేయవద్దు. క్రమం తప్పకుండా దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడాలి. కొందరు మాయమాటలు నమ్మి ఆరోగ్యం పాడుచేసుకోవద్దు.

# బీసీ సంక్షేమ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సరోజ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సరోజ నియమితులయ్యారు. హైదరాబాద్ జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో పెద్దపల్లి పట్టణానికి చెందిన సరోజను బిసి సంక్షే మ సంఘం మహిళా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.క్రిష్ణ చేతుల మీదుగా నియామకపు ప త్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం, మహిళా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని సరోజన అన్నారు. బిసిలు అంతా ఒకే తాటిపై క్రిష్ణయ్య నాయకత్వంలో రాజ్యాధికార సాధన వైపు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కిగ్ ప్రెసిడెంట్ దీపిక బిల్లా, జాతీయ కన్వీనర్ గజ్జ క్రిష్ణ, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నీలా వెంకటేష్, బీసీ నాయకులు అనంతయ్య, రాజ్‌కుమార్ తదితరులున్నారు. తన నియామకానికి సహకరించిన క్రిష్ణయ్యకు, బిసి సంక్షేమ సంఘం నాయకులకు సరోజ కృతజ్ఞతలు తెలిపారు.




## నూతన సమీకృత కలెక్టరేట్‌ను పరిశీలించిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి...

ఇప్పటికే నిర్మాణం పూర్తయిన దృష్ట్యా తుది పరిశీలన జరుపుతూ ప్రతి విభాగం, ప్రతి గదిని వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐడిఓసి లోని ప్రతి అంగులాన్ని శుభ్రం చేయించాలని నీటి వసతి, టాయిలెట్స్, విధ్యుత్ వ్యవస్థ, లైటింగ్ పూర్తిస్థాయిలో సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. ప్రారంభోత్స వానికి ముందే నూతన ఐడిఓసి కు అన్ని హంగులు, సదుపాయాలతో అందంగా ముస్తాబు చేయాలన్నారు. ఐడిఓసి పరిసరాలన్ని పచ్చదనంతో ఆహ్లాదంగా ఆకర్షణీయంగా ఉండేలా తీర్చి దిద్దాలన్నారు. ప్రారంభోత్స వం జరిగిన రోజు నుంచే ఆయా శాఖల కార్యకలాపాలన్ని న్యూ ఐడిఓసి వేదికగానే జరుగుతాయని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని వసతులు అందుబాటులోకి వచ్చేలా యుద్ధప్రాతిపదికన తుది దశ పనులను పూర్తి చేయించాలన్నారు. పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్‌లు మంద మకరంద్, బిఎస్ లత, ఆర్డీవో మాధురి, పలువురు జిల్లా అధికారులు ఉన్నారు.

## సేలవులలో జగిత్యాల మున్సిపల్ కమీషనర్

**ప్రజాప్రతినిధుల ఓత్తిడితోనేనా**

**పాత ఫైల్స్ విచారణ నే కారణమా**

**జగిత్యాల మున్సిపల్‌లో పనిచేయడానికి కమీషనర్లు నిరాసక్తత**

**10 రోజులలో జగిత్యాలకు సిఎం కేసిఆర్ రాక**

**మున్సిపల్ కమీషర్ సేలవు పై వెళ్లడంపై పట్టణంలో చర్చ**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** జగిత్యాల మున్సిపల్ కమీషనర్ గంగాధర్ 15 రోజులు సేలవు పై వెళ్లడంతో జగిత్యాల పట్టణంలో పలురకాల చర్చ మొదలైంది. జగిత్యాల కమీషనర్ గంగాధం అనారోగ్యకాణలతో నవంబర్ 28 నుండి డిసెంబర్ 12 వరకు 15 రోజలు సేలవు లేటర్ పంపించడంతో పాటు, తన దగ్గర ఉన్న ప్రభుత్వ సిమ్ కార్డును కార్యాలయానికి పంపించాడు. జగిత్యాలకు 2 నెలల క్రితమే జగిత్యాలలో మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టడంతోనే అతని ముందు అనేక సమస్యలతో కూడిన సవాళ్లు ఉన్నాయి. జగిత్యాల మున్సిపల్ పరిధిలో 48 వార్డులు ఉండగా పట్టణ చివరి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజిలు, మంచి నీటి సరఫరా, విద్యాత్ దీపాలు తదితర వాటిని ఏర్పాటుచేయాల్సి ఉంది. గతంలో పనిచేసి బదిలి అయిన స్వరుపారాణి సమస్యాత్మకంగా ఉన్న కొన్ని ఫైళ్లపై సంతకాలు పెట్టి పోలేదు. కొత్త కమీషనర్ గంగాధర్ వచ్చినంక ఆఫైళ్లపై సంతకాలు పెట్టమని ఓత్తిడి వచ్చింది కాని వాటిపై సంతకాలు పెట్టడానికి నిరాకరించారు. టవర్ ప్రాంతంలో ఓ భవన నిర్మాణ అనుమతికి రాజకీయంగా చాల ఓత్తిడి వచ్చినట్లు పలువురు అరోపిస్తున్నారు. అంతే కాకుండా గత కొంత కాలంగా మున్సిపల్ వాహనాలలో డిజిల్‌లో అవినీతి జరిగినట్లు, బిల్లుల విషమంలో తేడా ఉన్నట్లు సమాచారం. అలాగే కరోణ సమయంలో టెంటు బిల్లులు అధికంగా ఉన్న విషయంలో, జవాన్‌లు, కార్మికుల నియమకంలో అవక తవకలు జరిగినట్లు అరోపణలు ఉన్నాయి. అంతే కాకుండా అధికార పార్టీ కౌన్సిలర్ డ్రైనేజి విషయంలో చైర్మన్ పై పిర్యాదు చేయడంతో అడ్రైనేజి పనులు ఒకరు ప్రారంభించాలని ఒకరు వద్దని ఒత్తిడిలు తేచ్చినట్లు పలువులు పేర్కొంటున్నారు. నూతనంగా భాద్యతలు చెపట్టిన అదనపు కలెక్టర్ మకరందం డిజిల్, జవాన్‌ల, కార్మికుల నియమకం తదితర ఫైళ్లు పరిశీలిస్తానని సిద్దంగా ఉండాలని కమీషనర్‌కు సమాచారం ఇచ్చినట్లు పలువురు పెర్కొంటున్నారు. ఈ సమస్యలన్నింటిని తట్టు కోలేక కమీషనర్ 15 రోజులు సేలవుపై వెల్లినట్లు పట్టణంలో పలువురు గుసగుస లాడుతున్నారు.

## వేజ్ బోర్డు జాప్యంపై టీబీజీకేఎస్ నిరసన

**రామగిరి, నవంబర్29, ప్రభాతవార్త:** 17నెలలుగా 11వ వేజ్‌బోర్డు అమలులో జాప్యం పట్ల జాతీయ సంఘాల అసమర్ధత స్పష్టంగా కనపడుతోందని దీనిని కార్మికులు గమనించాలని ఆర్జీ3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య మంగళవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని వివిధ గులపై టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య ఆధ్వర్యంలో కార్మికులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17నెలలుగా 11వ వేజ్‌బోర్డు అమలులో జాప్యం పట్ల జాతీయ సంఘాల అసమర్ధత స్పష్టంగా కనపడుతోందని, అదే విధంగా 11వ వేజ్‌బోర్డు సమావేశాలకు వెళ్ళి నిమ్మకు నీరుత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దానికి నిదర్శనమే 17నెలలుగా అమలు కావడం లేదని అన్నారు నేడు జరిగే సమావేశంలోనైనా అమలు చేసుకొని తిరిగి వస్తారో, వాయిదాలతో వస్తారో, అని అనుమానాలను వ్యక్తం చేశారు. అనంతరం ఆయా గనుల మేనేజర్లకు వినతి పత్రాలను అందించారు. ఈ నిరసన కార్యక్రమాల్లో నాయకులు దాసరి మల్లేష్, శేఖర్, రమేష్ రాంమూర్తి, గట్టయ్య, సతీష్‌రెడ్డి, శంకర్ తదితరులున్నారు.



# అక్రమ కేసులు పెట్టడంపై ఖాన్‌సాయిపేట గ్రామస్థుల ఆందోళన



*మంథని రూరల్ - ప్రభాతవార్త*

అటవీశాఖ అధికారుల అనుమతితోనే తాము పోడు వ్యవసాయం చేసుకోవటానికి సిద్ధంకాగా తమతో తెల్లకాగితాలపైన సంతకాలు తీసుకుని అధికారులు తప్పుడు కేసులు పెట్టారని ఆరోపిస్తు మంగళవారం ఖాన్‌సాయిపేట గ్రామస్థులు మంథనిలో ఆందోళన చేశారు. ఖాన్‌సాయిపేట గ్రామస్థులు అటవీప్రాంతంలోని చెట్లను కొట్టి పోడు వ్యవసాయం చేసుకోవటానికి ప్రయతి ్నంచారని అటవీశాఖ అదికారులు 15మంది గ్రామస్థులపైన కేసులు నమోదు చేశారు. కాగా మంగళవారం అటవీశాఖ అధికారులు 15మందిని తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రికి ఆరోగ్యపరీక్షలు చేయటానికి వెలుతుండగా గ్రామానికి చెందిన మహిళలు అడ్డుతిరిగి మంథని అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వ హించారు. తమపైన అక్రమంగా కేసులు పెట్టారని తమకు మాయ మాటలు చెప్పి మాదగ్గరి నుండి ఆధార్ కార్డులు, రేషన్‌కార్డులు తీసుకుని తమపైనే తప్పుడు కేసులు పెట్టారని వారు ఆరో పించారు. తమపైన పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. కాగా సంఘటన స్థలానికి ఎస్సై వెంకటేశ్వర్ చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడి వారిని ఆసుపత్రికి తరలించారు.

## చికిత్స పొందుతున్న డివైసిఎంఓకు పరామర్శ

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



ప్రమాదానికి గురై కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజును ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పక్షాన సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ చొప్పదండి దుర్గాప్రసాద్ మంగళ వారం పరామర్శించారు. ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకొని, డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కు ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట అడకపురం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, వైస్ ప్రెసిడెంట్ ఆర్జీ 2 బొక్కల శ్రీనివాస్, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకునూరి రాజయ్య ఉన్నారు.

## రెండు గ్రామాల తెరాసా మహిళా కమిటీ ఎన్నిక

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం తెరాసా మహిళా మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి ఆధ్వర్యంలో మండలంలోని రామక్రిష్ణాపూర్, సీతంపల్లి గ్రామాల తెరాసా మహిళా కమిటీలను మంగళవారం ఎన్నుకున్నారు. ఎంపిపి జక్కుల ముత్తయ్య, సర్పంచ్‌లు ఉప్పు సుగుణ శ్రీనివాస్, నగేష్‌ల సమక్షంలో ఈ రెండు గ్రామాల తెరాసా మహిళా కమిటీ ఎన్నిక జరిగింది. రామక్రిష్ణాపూర్ గ్రామ అధ్యక్షురాలుగా బొల్లం రజిత, ఉపాధ్యక్షురాలుగా బుర్ర ప్రమీల, ప్రధాన కార్యదర్శిగా ధరణి లక్ష్మి, కోశాధికారిగా దండె సరోజన, ప్రచార కార్యదర్శిగా ఉప్పు సుగుణ, సహాయ కార్యదర్శిగా తూండ్ల స్వప్న, కార్యదర్శిగా అరిగల సరోజన, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అదేవిధంగా సీతంపల్లి గ్రామ అధ్యక్షురాలుగా కన్నూరి విజయ, ఉపాధ్యక్షురాలుగా కారుకూరి రాజేశ్వరీ, ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి రజిత, సంయుక్త కార్యదర్శిగా మామిడి వసుమతి, కోశాధికారిగా జక్కుల వసంతతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్‌లు పంతంగి సదయ్య, జక్కుల ఓదెలు, గ్రామ శాఖ అధ్యక్షుడు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు తాటి నాగరాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్, గ్రామ యూత్ అధ్యక్షుడు నరేష్, డైరెక్టర్ ఓదెలు, వార్డు మెంబర్స్ లింగం మల్లయ్య, రాపల్లి మల్లేష్, రాజు, తెరాసా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు హుజురాబాద్‌లో జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*వీణవంక, ప్రభాత వార్త:*

రాష్ట్రంలో రైతులు, పోడు భూముల సమస్యలతో పాటు ధరణీ పోర్టల్ సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నందున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు బుధవారం హుజురాబాద్ నియోజకవర్గంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాన్ని వీణవంక మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వహక అధ్యక్షులు హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కార్మికులకు అన్యాయం చేస్తే సహించబోం

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్**

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



వేజ్‌బోర్డు సింగరేణి కార్మికులకు అన్యాయం చేస్తే సహించబోమని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ హెచ్చరించారు. టిబిజికెఎస్ కేంద్ర నాయకుల పిలుపు మేరకు సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లపై టిబిజికెఎస్ నాయకులు, కార్యకర్తలు కార్మికులతో కలిసి మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి అధికారులకు వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా అయిలి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ సంఘాలకు అధికారం, పదవులు, కార్మికులకు ఇచ్చే చంద డబ్బుల వసూలు మీద ఉన్న శ్రద్ధ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల లేదని, వేజ్‌బోర్డు సమయం ముగిసి 18 నెలలు అవుతున్న ఇప్పటి వరకు ఏ ఒక్క అగ్రిమెంట్‌పై కూడా ఒప్పందం చేసుకోకుండా మీటింగ్‌ల పేరుతో కార్మికుల డబ్బులను వృథా చేస్తూ జల్సాలకు తిరుగుతున్నారని విర్శించారు. ఐదు జాతీయ సంఘాలలో ఏ ఒక్క సంఘం కూడా వేజ్‌బోర్డు కార్మికులకు న్యాయం చేస్తామని చెప్పలేకపోతున్నారంటే వారికి వేజ్‌బోర్డు సాధనలో ఆసక్తి లేదన్న విషయం అర్థమవుతుందని అన్నారు. ఇప్పటికైనా జాతీయ సంఘాలు తీరు మార్చుకొని నేడు జరుగబోయే వేజ్‌బోర్డులో న్యాయంగా ఆరావాల్సిన హక్కుల పట్ల కృషి చేయాలని, లేదంటే ఆందోళనలు తప్పవని అన్నారు. కార్యక్రమాల్లో సెంట్రల్ కమిటీ నాయకులు, జిఎం కమిటీ, రెసిడెన్షియల్ కమిటీ, ఫిట్ కార్యదర్శులు, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ, టెంపుల్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహితకు కళాశ్రీ ఆత్మీయ సత్కారం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లాకు చెందిన భారతి పిల్లల హాస్పిటల్ డా.రాచకొండ నాగరత్న ఇటీవల హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు అందుకున్న సందర్భంగా కళాశ్రీ సాహితి వేదిక జగిత్యాల అధినేత గుండేటి రాజు,కవయిత్రులు మద్దెల సరోజన,అయిత అనిత ఆధ్వర్యంలో ఆసుపత్రి కార్యాలయంలో డా. రాచకొండ నాగరత్న శ్రీనివాస్ దంపతులును శాలువా,మెమోంటోతో ఘనంగా సత్కరించారు.డా.నాగరత్న



మాట్లాడుతూ ఈ అవార్డు నాపై మరింత భాధ్యత పెంచిందని,ఇకపై సామాజిక సేవాభావంతో ముందుకు వెలుతానని అన్నారు.

## నేరాలు-దారుణాలు



## రామగిరిలో రాత్రిళ్ళు అక్రమ ఇసుక దందా.?

*రామగిరి, నవంబర్29, ప్రభాతవార్త*

రామగిరి మండలంలోని వివిధ గ్రామాల్లోకి నిత్యం సాయంత్రం 8నుంచి తెల్లవారు జామున 5గంటల వరకు అనుమతులు లేని ఇసుక దందాను



గోపాల్‌పూర్, ఖమ్మంపల్లి, గుంజపడుగు నుంచి కొందరు దళారులు కొనసాగిస్తున్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగరి మండలంలోని ప్రతినిత్యం సాయంత్రం 8నుంచి తెల్లవారు జామున 5గంటల వరకు అనుమతులు లేకుండా ఇసుకను పలు ట్రాక్టర్లో అతి వేంగతో మంథని-పెద్దపల్లి ప్రధాన రోడ్డు, 8యైంటిక్లైలైన్ కాలనీ నుంచి, అడ్రియాలాంగ్‌వాల్ ప్రాజెక్టు ప్రక్కన నుంచి ఉన్న రోడ్డునుంచి ఇసుక తరలింస్తూ దందాను పలువురు దళారులు కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవలే గత నెల క్రితం సంబంధిత అధికారులు డేగ కన్నతో నిఘా వేసి పట్టుకుంటుకున్నారు. అయితే మళ్ళీ కొత్త దారుల్లో అధికారుల కండ్లు కప్పి నాలుగు రోజులు దళారులు మళ్ళీ ఇసుక దందాను కొనసాగింస్తూ ప్రభుత్వ వేల ఆదాయంకు గండి కొడుతున్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని అదే విధంగా ప్రభుత్వం ఆదాయంను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## కారణ జన్ములు ముఖ్యమంత్రి కెసిఆర్

**- మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



తెలంగాణ ఏర్పాటు కోసం పుట్టిన కారణజన్ములు ముఖ్యమంత్రి కెసిఆర్ అని మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ అన్నారు. దీక్షా దివాస్‌ను పురస్కరించుకొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పెద్దపల్లి జిల్లా మెంబర్ యాసర్ల తిమోతి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ హాజరై సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుడో... కెసిఆర్ చచ్చుడో అనే నినాదంతో 2009 నవంబర్ 29న కెసిఆర్ అమరణ నిరాహార దీక్షకు దిగారని, కరీంనగర్ ఉత్తర తెలంగాణ భవన్ నుంచి సిద్ధిపేట దీక్ష స్థలికి వెళ్తుండగా మానేరు వంతెన అలుగునూరు వద్ద కెసిఆర్‌ను అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు తరలించగా, 11 రోజులు దీక్ష చేశారని, ఆ దీక్ష చేసి నేటికి 13 ఏళ్లు కాగా నేడు దీక్షా దివాస్‌గా నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ చెరుకు బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ నారాయణదాసు మారుతి, టిఆర్ఎస్ పార్టీ యూత్ అధికార ప్రతినిధి మోహిద్ సన్నీ, మాచర్ల శ్రీనివాస్, పులిపాక వెంకటేష్, మేకల శివ, నితిన్ తదితరులున్నారు.

## వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో మంగళవారం పోలీసులు వాహన తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ రాము ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టి రికార్డులు లేని వాహనాలు, ద్విచక్ర వాహనంలో హెల్మెట్‌లేని వారికి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలకు డ్రంక్అండ్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి ఫైన్లు వేశారు. వాహనాలకు తప్పకుండా రికార్డులు ఉండాలన్నారు. వాహనాలు నడుపు వారికి డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఉండాలని వాహనదారులకు సూచించారు.

# సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

**రాయికల్, ప్రభాతవార్త**



మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని జగిత్యాల ఎమె ల్యే సంజయ్‌కుమార్ ప్రారంభించి, గ్రామ శివారులో నిర్మిస్తున్న రహదారి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అన్ని కుల సంఘాల అభివృద్ధి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నాన్నారు. గౌడ కులస్థులకు చెట్టు పన్ను రద్దు చేయడం, చెట్టుపై నుండి గాయపడ్డ, మరణించిన వారనికి ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమం అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి,జడ్పీటీసీ ఆశ్వని, మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, సర్పంచ్ లావణ్యవేణు, ఉపసర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**

మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూత నంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్ర హాన్ని ఎమె ల్సీ జీవన్‌రెడ్డి ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల కనుగుణంగా ముందుకు సాగాలని, యువత పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి, నాయకులు గుర్రం మహేందర్‌గౌడ్, గుండ మధు, మహిపాల్‌రెడ్డి, మరిపెల్లి శ్రీనివాస్‌గౌడ్, ఆదిరెడ్డి, గంగారెడ్డి, రాజేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చీకట్ల రాజశేఖర్‌కు ఘన సన్మానం

**చొప్పదండి ప్రబాతవార్త:**



చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్‌గా ఎన్నికైన చీకట్ల రాజశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సాయిబాబా ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డి పట్టణ పద్మశాలి సంఘం అద్యక్షులు దండే రాజయ్య ఆద్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. చీకట్ల రాజశేఖర్ హనుమాన్ సాయిభజన మండలి సభ్యునిగా సేవలను అందించిన నేపథ్యంలో భజన మండలి బృందం ఘనంగా సన్మానం చేశారు. ఆయన నియామకానికి సహకరించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు భజన మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండె లింగన్న, చీకట్ల లచ్చయ్య, దూస రాము, పిట్టల రఘు, మంచికట్ల విఠల్, మల్లేశం, దూస లక్ష్మినర్స య్య, దండే క్రిష్ణ, గాజుల రాజ్‌కుమార్, పెంటి భూమన్న, దండె కొమురయ్య, దండె నంది, దండె సత్యానంద్, పూదరి లస్మయ్య, నారాయణ, కొక్కుల మునిందర్, ప్రణీత్, చిలుకునూరి లక్ష్మిరాజం, కొత్తపల్లి శ్రీనివాస్, గర్శకుర్తి కనుకయ్య, బత్తుల రవి, తదితరులు పాల్గోన్నారు.

## రైతు ధర్నా విజయవంతం చేయాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

టీసీసీ ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో ఆర్డీఓ కార్యాలం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు బాగు కోసం, రైతు వ్యతిరేక ప్రభుత్వ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న రైతు ధర్నాను విజయవంతం చేయాలని టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలుగా ఉన్న ధరణి పోర్టల్ వల్ల తలెత్తిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ధరణి పోర్టల్‌ను రద్దు చేయాని, రైతులకు ఏకకాలంలో రూ. లక్ష రుణమాఫీ చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షుడు అమరేందర్, ప్రధాన కార్యదర్శి తుపాకుల భాజన్న, ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు కృష్ణప్రసాద్, కార్యదర్శి నర్స య్య, సహాయ కార్యదర్శి వెంకట్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నసీర్ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయంలో పూజలు

**రాయికల్, ప్రభాతవార్త**

పట్టణంలోని శివాలయంవాడలో గల గల పురాతన ఆలయం ఏకశిలా ఆంజనేయస్వామి, శివలింగం, ఇతర దేవతామూర్తుల విగ్రహాలు శిథిలమైపోయి కూలిపోవడంతో వందల సంవత్స రాలు పొలంలో ఉంది. కాగా కొందరు వ్యక్తులు ఆలయ విగ్రహాన్ని పెలికించి పడేశారు. గమనించిన విశ్వహిందూ పరిషత్, భగరంగ్‌దళ్, హిందూ వాహిని సంస్థల ప్రతినిధులు, భక్తులు ఆంజనేయస్వామి విగ్రహాలను సరి చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాయితి గంగాధర్, కొత్తపల్లి సంజీవ్, వినయ్, సతీష్, గంగాధర్, శివకుమార్, శ్రీకాంత , సతీష్, నాగరాజు, రాజు, కిశోర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మొగిళిపాలెంలో దీక్షాదివస్ దినోత్సవం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



తిమ్మాపూర్ మండలం మొగిళిపాలెం గ్రామంలో దీక్షా దివస్ సందర్భంగా మంగళవారం అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, గ్రామస్థులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మకమిటి చైర్మన్ పాశం అశోక్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం సాధించడానికి తెలంగాణ ఉద్యమకారులు చేసిన పోరాటాలు, దీక్షలు, సమ్మెలు, నిరసనలతో పాటు సిఎం కేసీఆర్ చేసిన త్యాగం, కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ అశోక్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వర్కోలు సమ్మయ్య, ఎలకపల్లి పరశురాములు, సీనియర్ నాయకులు పాశం రాజిరెడ్డి, కొమ్ము సంపత్, ముక్క రవి, సంపత్ రెడ్డి, సంజీవ రెడ్డి, సమ్మయ్య, కిష్టయ్య, యూత్ నాయకులు సాయి, శ్రావణ్, పరశురాములు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల పాదయాత్ర బస్సుని దగ్ధం చేయడం సిగ్గు చేటు

**కోరుట్ల, ప్రభాతవార్త**



టీఆర్ఎస్ ప్రభుత్వం అనినీతిని ప్రజల్లో ఎండగడుతూ విజయవంతం సాగతున్న వైఎస్సా ర్‌టీపీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్. షర్మిల పాదయాత్రకు అడుగడుగున అటంకాలు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సా ఆర్ టీపీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ పోలీసుల సమక్షంలో షర్మిల బస్సును దగ్ధం చేయడం సిగ్గుచేటన్నారు. ఈ దురా ర్మగ్గానికి పాల్పడిని టీఆర్ఎస్ దుండుగులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీం పట్నం మండలాధ్యక్షులు నేతి శ్రీకాంత్, కొమ్ముల చిన్నారెడ్డి, గడ్డం శేఖర్‌రెడ్డి, యూత్ నాయకులు వివేక్, రాజశేఖర్, రవి, అప్స ర్, అజయ్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పారుపల్లిలో అంతరానితనంపై అవగాహన

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో అంటరానితనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాముల నివారణ కోసం ప్రజలలో అవగాహన కల్పించేందుకు నేడు పౌర హక్కుల దినోత్స వాన్ని నిర్వహించచడం జరుగుతుందని తహాశీల్దార్ ఆర్.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని కోరారు.

## కోరుట్ల వార్త

## క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేయాలి

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం గ్రామాల్లో నిర్మిస్తున్న క్రీడ ప్రాంగణాలను అభివృద్ధి చేయాలని ఎంపిడివో పుల్లయ్య అన్నారు. మంగళవారం నందగరి, ఐత్‌పల్లి గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల స్థలాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. క్రీడాకారులకు అనుగుణంగా క్రీడా ప్రాంగణాలను అభివృద్ది చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రాజేశం, పీల్డు అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పూదోట మల్లన్న జాతర మహోత్సవం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని అయిలాపూర్ గ్రామంలోని పూదోట మల్లన్న స్వామి జాతర పట్నాం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు



భక్తిశ్రద్ధలతో బోనాలను ఎత్తుకొని డోలు చప్పులతో అలయనికి చేరుకొని స్వామి వారికి సమర్పించారు.పట్నాలువేసి ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీపీ తోట నారాయణ,తెరాస మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్‌లు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిడుగు రాధ సంధయ్య, ఉపసర్పంచ్, ఎంపీటీసీలు,వార్డుసభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమగ్రంగా రామగుండం అభివృద్ధి కృషి

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సమగ్రంగా రామగుండం అభివృద్ధికి తాను కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే చందర్ అన్నారు. మంగళవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. 21వ డివిజన్‌లో రూ.30లక్షల పట్టణ ప్రగతి నిధులతో సిసి రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణ ప్రగతి నిధుల కింద 3వ డివిజన్‌లో రూ.10లక్షల వ్యయంతో రోడ్డు పనులు, 4వ డివిజన్ పరిధిలో రూ.20లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, 25వ డివిజన్ పరిధిలో రూ.20లక్షల వ్యయంతో రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండంను అభివృద్ధిలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలబెడుతానని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కమీషనర్ బి.సుమన్ రావు, కార్పొరేటర్లు అఫ్రీన్ ఫాతిమా, కన్నూరి సతీష్ కుమార్, కుమ్మరి శ్రీనివాస్, రమణారెడ్డి, దాతు శ్రీనివాస్, సాగంటి శంకర్ తదితరులున్నారు.

జగిత్యాల వార్త

# రైతన్న సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

## ధాన్యం తూకం ఎక్కువగా వేసిన పట్టించుకోని ఎమ్మెల్యే బిజెపిపై విమర్శలు చేయడం సరికాదు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కరీంనగర్ ఎంపి బండి సంజయ్ చేస్తున్న ప్రజా సంగ్రామ యాత్ర,బైంసా సభకు ముందుగానే అన్ని అనుమతులు ఇచ్చినట్టే ఇచ్చి,కేవలం ఒక వర్గం ఓట్లు సాధించుకోవడానికి మాత్రమే టిఆర్ఎస్ ఓటు బ్యాంకు రాజకీయానికి పాల్పడుతోందని,వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి మాత్రమే పరిమితమైన ఎమ్మెల్యే,రైతాంగ బాధలు పట్టించుకోకుండా రైస్ మిల్లర్లతో కుమ్మక్కై ప్రతి సెంటర్లలో అధిక తూకం ద్వారా రైతులను దోచుకుంటూ రైతు కుటుంబాలలో ప్రశాంతతను చెడగొడుతున్నారని బిజెపి నియోజకవర్గ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి అన్నారు.ప్రజా సంగ్రామ యాత్రను కొనసాగించుకోవచ్చని హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా బండి సంజయ్ జగిత్యాలలో ప్రశాంతతనే చెడ గొడు తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందనీ, ఒక న్యాయవాది పుత్రుడై ఉండి, స్వతహాగా డాక్టర్ అయినప్పటికి వరుస బాలింతల మరణాల గురించి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా



వ్యవహరిస్తూ బాధితుల కుటుంబాల్లో ప్రశాంతత లేకుండా చేస్తున్నారని బిజెపి జగిత్యాల నియోజక వర్గ కన్వీనర్ మదన్మోహన్ ఎమ్మెల్యే వ్యాఖ్యాలను ఖండించారు.టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడక ముందు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాం తంగా ఉండేదని,టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే హిందూ-ముస్లిం గొడవలు,గోండు-లంబాడీల గొడవలు సృష్టించి టిఆర్ఎస్ ఓటు బ్యాంకు రాజకీ యానికి పాల్పడుతోందని మున్సి పల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణ హరి వ్యాఖ్యానించారు.ఈ కార్యక్ర మంలో జగిత్యాల టౌన్ అధ్యక్షులు వీరబత్తిని అనిల్కుమార్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ బెజ్జారపు ప్రవీణ్కుమార్,బిజెపి నాయకులు పులి శ్రీధర్ పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

## షర్మిల పాదయాత్రకు పూర్తి భద్రత కల్పించాలి

## జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ డిమాండ్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




వైఎస్ రాజశేఖర్రెడ్డి తరహాలోనే తెలంగాణలో సుపరిపాలన అందించేందుకు వైఎస్ షర్మిల చేపడుతున్న పాదయాత్రపై తెరాస గుండాలు దాడి చేసి వాహనాన్ని కాలబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తెలంగాణలో షర్మిల పాదయాత్రకు ప్రభుత్వం పూర్తి భద్రత కల్పించాలని వైఎస్ఆర్ టిపార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ డిమాండ్ చేశారు.మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట వైఎస్ఆర్టీపి జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చెదల సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తెలుసుకోవడానికి వైఎస్ షర్మిల పాదయాత్ర చేపట్టిందన్నారు.పెరుగుతున్న ప్రజల ఆదరణతో తట్టుకోలేని తెరాస శ్రేణులు వైఎస్ షర్మిల వాహనంపై దాడికి దిగారన్నారు.ఇంతటితో ఆగకుండా పోలీసులు షర్మిలను అరెస్ట్ చేసి హైదరాబాద్కు తరలించడం అన్యాయమన్నారు.సత్వరమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణలో షర్మిల పాదయాత్రను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని,దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు.ఆయన వెంట జిల్లా కో ఆర్డినేటర్ కాముని గంగాధర్,రాజమ్మ వినయరెడ్డితో పాటు పలువురు మహిళా నాయకురాల్లు ఉన్నారు.

# బిసి విదార్థి యువజనుల హక్కులకై డిసెంబర్ 2 నుండి పోరుయాత్ర

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

తాటికొండ విక్రమ్ గౌడ్ బిసి విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు నేడు జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఆవరణలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుయాత్ర పోస్టర్ను ముఖ్య అతిథిగా విచ్చేసిన విక్రమ్ గౌడ్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు తెలిసిందే అని ఈ పాపం రాష్ట్ర ప్రభుత్వానిదే అని వీరు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్న నేటికి బిసి కార్పొరేషన్ ద్వారా ఏ ఒక్క బిసి కూడా ఒక్క రూపాయి కూడా సబ్సిడీ రుణం దక్కలేదని వెంటనే బిసిలకు 25 వేల కోట్లతో ప్రతి బిసి కుటుంబా నికి 10 లక్షల రూపాయల సబ్సిడీ రుణాలు ఇవ్వాలని,రాష్ట్రంలో ఉన్న బిసి సంక్షేమ హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని ఇటీవల కాలంలో బిసి విద్యార్థుల అనేక ఇబ్బందులు పడు తున్నారని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఓరగంటి భార్గ వరాం, బిసి సంక్షేమ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆకుల నాగ రాజు, ఇంద్రం రజక,అల్వాల అర్జున్, సంజీవ్గౌడ్,పులి నర్స య్య, ముదిరాజ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,గట్ల ప్రతాప్ జిల్లా ఉపాధ్యాయులు,అక్కినపెల్లి కాశీనాథం టిడిపి రాష్ట్ర కార్యదర్శి,పెండం గంగాధర్, మారవేణి క్రాంతి, విజయ్కుమార్, న్యాయవాది, కొరుగంటి,సాయికుమార్, మంతెన అక్షయ్,నేరెళ్ల చంద్రమౌళిగౌడ్,రంగు శ్రీకాంత్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# క్యాదాసు నాగయ్యను సన్మానించిన పద్మశాలి సేవాసంఘం నాయకులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



గానకోకిల,కళానికేతన్ అధ్యక్షులుగా ఎన్నికైన నాగయ్యకు పద్మశాలి సేవాసంఘం వారి కార్యవర్గం శ్రీభక్త మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,శ్రీస్వామి వారి కృపా వారిపై ఎల్లవేళలా ఉండాలని వేద బ్రహ్మణులు ఆశీర్వదించి,ఆయనను శాలువాతో సన్మానించారు.పద్మశాలీలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరు సేవాభావంతో ముందుకు రావాలని సంఘం అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్,కార్యదర్శి తాటిపాముల వినోద్కుమార్,కోశాధికారి మ్యానపురి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు గుండేటి స్వరాజ్య లక్ష్మి,మ్యాన శబరి తదితరులు కోరారు.

# పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్రెడ్డి

కొడిమ్యాల ప్రబాత వార్త:



కొడిమ్యాల మండలం డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన 20 మంది సోమవారం ధర్మపురికి గంగస్నానంకు వెళ్తుండగా నేరెళ్ళ వద్ద టాటా ఏస్ వాహనం టైర్ పేలి బోల్తా పడింది ఈ విషయం తెలుసుకొని మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ జీవన్రెడ్డి, చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మేడిపల్లి సత్యం పరామర్శించడం జరిగింది. వారి వెంట కొడిమ్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రమోహన్, లక్ష్మారాడ్డి, గంగరెడ్డి, చందు పరామర్శించారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని బర్దిపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఏకరూప దుస్తులను సర్పంచ్ సంగం సాగర్ మంగళవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధా ్యయులు రమేష్, పంచాయితీ కార్యదర్శి వినయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఆర్126 వెరైటీ వైపే రైతన్నల చూపు

ప్రభాతవార్త, ఇల్లందకుంట:




ఏసంగికి రైతాంగం వరినాట్లకు సిద్ధమౌతున్న నేపథ్యంలో మార్కెట్లోకి కొత్తగా వచ్చిన వరి రకం పిఆర్126 వైపే రైతులు మొగ్గుచూపుతున్నారు. పంజాబ్ నుంచి వచ్చిన ఈ వరి వెరైటీ ఒక ఎకరానికి 40 క్వింటాళ్ళ దిగుబడిని ఇస్తుందనే వదంతులు రావడంతో ఆశతో రైతులు ఈ ఏసంగికి వారి పంట పొలాలలో సాగు చేయడానికి ఇష్టప డుతున్నారు. ఇప్పటికే చాలా మంది రైతులు ఈ విత్తనాలను మొగుళ్ళపల్లి, బద్వాన్పల్లి నుండి తీసుకువచ్చి నానబెట్టి మొలక కూడా అలికినట్లు కొందరు రైతులు చెబుతున్నారు. ఈ వెరైటీని బద్వాన్పల్లిలో గత మూడు సంవత్సరాల నుండి పండిస్తూ ఐకేపి ద్వారా అమ్ముతున్నట్లు రైతులు అంటున్నారు. ఇప్పటికే ఇల్లందకుంట మండలంలోని మల్లన్నపల్లి, రాచపల్లి, గడ్డివానిపల్లి తదితర గ్రామాలలోని రైతులు సుమారు 100 ఎకరాలకు పైనే ఈ ఏసంగికి ఈ వెరైటీని వేస్తున్నట్లు సమాచారం. ఈ వెరైటీపై మండల వ్యవసాయశాఖ దృష్టి సారించి మార్కెటింగ్ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా లేవా అనే కోణంలో విచారణ చేసి మార్కెటింగ్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. అలాగే ఈ వెరైటీపై రైతులకు పూర్తి విశ్లేషణ ఇవ్వాల్సిందిగా కోరుకుంటున్నారు.

# హింసను, ఉన్మాదాన్ని ప్రేరేపించే యాత్ర

## - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్కుమార్ చెపడుతున్న యాత్ర హింసను ఉన్మాదాన్ని ప్రేరేపించేవిధంగా ఉందని, ఈ యాత్రతో ప్రజలకు ఒరిగేది ఏమి లేదని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించడమే బిజెపి ఉద్దేశ్యంగా ఉందని, అన్నారు. అల్లర్లు,



మత విద్వేషాలు, రేపుతూ ఆగమాగం చేయాలని చూస్తున్నారని అన్నారు. పచ్చని తెలంగాణ లో విషపు కాలనాగు కుట్రలను సాగనియమని అన్నారు. పోలీసుల అనుమతి లేకపోతే యాత్ర ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని బిజెపి కూని చేసి విలువలు పాటించడం లేదని అన్నారు. ప్రభుత్వాలను కూల్చడమే బిజెపిలక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రహదారిపై టైర్లకు నిప్పు పెట్టడం ఇదేనా శాంతియాత్ర అని ప్రశ్నించారు. పచ్చనితెలంగాణను బిజెపి పెడుతున్న చిచ్చును ప్రజలు జీర్ణించుకోవడం లేదని అన్నారు. ఇక బిజెపి ఆటలు తెలంగాణలో సాగవని హెచ్చరించారు.



# మెటుపల్లి వార్త

## ఘనంగా జ్ఞానోదయ డిగ్రీ, పిజి కళాశాల స్వాగత ఉత్సవ వేడుకలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పిజి కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థులకు తృతీయ, ద్వితీయ సంవత్సర విద్యార్థిని, విద్యార్థులు మంగళవారం స్వాగత ఉత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని మనోహర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ కళాశాల వ్యవస్థ ఉద్దేశ్యం గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన ఉన్నత విద్యను అందించాలనే సదుద్దేశ్యంతో స్థాపించడం జరిగిందని, ఇందులో ఉన్న చదువు పూర్తి చేసుకున్న ఎంతో మంది



విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారాని వారు కళాశాలకు పేరు, ప్రఖ్యాతలు తెస్తున్నారాని తెలిపారు. విద్యార్థులకు చెప్పేది ఒకటే లక్ష్యం సాధించాలనే ఉద్దేశ్య పట్టుదల ఉండాలని దీని ద్వారా ప్రతి ఒక్కరు ఉత్తమ పౌరులుగా ఉన్నత స్థానంలోకి చేరుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ మహాజన్ నర్సింలు, డైరెక్టర్ కమలాకర్‌రావు, వేణు గోపాల్, దొంతుల రాజ్‌కుమార్, చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, సాయి



గౌతమ్, ప్రిన్సిపాల్ కె.వి.సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఆధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఖాతాలు పంపిణీ

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన కెనరా బా ్యంక్ మొగిలిపేట వారి ఆధ్వర్యంలో మండలంలోని కుస్తాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉపకార వేతనాల కోసం జీరో బా ్యలెన్స్ ఖాతాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ సిబ్బంది పిప్పెర అన్వేష్‌కుమార్ మాట్లాడుతూ కెనరా బ్యాంక్ విద్యార్థులకు అందిస్తున్న పథకాలను ఉపయోగించుకుని భవిష్యత్‌లో ఉన్నత విద్యను అభ్యసించి స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నునావత్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల పాదయాత్ర బస్సును దగ్ధం చేయడం సిగ్గుచేటు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



వైఎస్ షర్మిల పాదయాత్ర బస్సును టిఆర్ఎస్ శ్రేణులు దగ్ధం చేయడం సిగ్గుచేటని వైఎస్ఆర్టిపి మల్లాపూర్ మండలాధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి తెలిపారు. వైఎస్ షర్మిల పాదయాత్ర బస్సును దగ్ధం చేసిన వారిపై మల్లాపూర్ వైఎస్ ఆర్టీపి మండలాధ ్యక్షుడు ఆధ్వ ర్యంలో శ్రేణులు మెట్‌పల్లి సబ్ కలెక్టరి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని ప్రజల్లో ఎండగడుతూ విజయవంతంగా సాగుతున్న షర్మిలమ్మ పాదయాత్రకు అడుగడుగున అటంకాలు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసుల సమక్షంలో బస్సుని దగ్ధం చేస్తున్నప్పటికి దుండగులను కనీసం ఆపే ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఇట్టి దుర్మార్గానికి పాల్పడిన టిఆర్ఎస్ దుండగులను ఆరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్టీపి మండల యూత్ అధ్యక్షుడు పోలాస వివేక్, రవితేజ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## అలిండియా అంబేద్కర్ యువజన సంఘం మెట్‌పల్లి మండలాధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



అలిండియా అంబేద్కర్ యువజన సంఘం మెట్‌పల్లి మండలాధ్యక్షుడిగా గోరుమంతుల ప్రవీణ్‌కుమార్, డివిజన్ ఆర్గనైజేషన్ కార్యదర్శిగా నేరెళ్ళ సృజన్ నియమిస్తూ జాతీయ ఉపాధ్యక్షుడు మగ్గిడి వెంకటనర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ళ శ్రీధర్‌ల సూచనల మేరకు జిల్లా అధ్యక్షుడు కారంగుల వసంత్‌రావు మంగళవారం నియమక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమకమైన మండలాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకోసం నిరంతరం శ్రమిస్తానని, ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని తన నియమకానికి సహకరించిన నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సహకార బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**

సహకార బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం బ్యాంక్ మేనేజర్ గాంధీ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వర్షకొండ గ్రామంలో రైతులు, గ్రామస్థులతో బ్యాంక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ గాంధీ మాట్లాడుతూ సహకార బ్యాంక్‌లో డిపాజిట్‌లు చేసి ఆధిక వడ్డీ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతుల శ్యామల, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పోనుగంటి వెంకట్, నాయకులు తుకారాం, ఉపసర్పంచ్ లక్ష్మణ్, అసిస్టెంట్ మేనేజర్ సతీస్, బ్యాంక్ సూపర్‌వైజర్ మారుతి, సిబ్బంది అభిలాష, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## తపాలా జీవిత భీమాపై ఇంటింటి ప్రచారం

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మండలంలోని మొగిలిపేట గ్రామంలో తపాలా జీవిత భీమాపై పోస్టల్ ఆధికారులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యంలో సేవింగ్ ఖాతాలు, రికరింగ్ డిపాజిట్లు, గ్రామీణ తపాలా జీవిత భీమా వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రామకృష్ణ, రాజేశం, శేఖర్, ఆత్మారం, యాదుళ్ళ, ఉమామహేష్, సంగీత, స్వాతి, రమణ, శ్రీనివాస్, రవితేజ, భూమయ్య, భూమేష్, శివ, పాల్గొన్నారు.

## ఓదెలలో ఎమ్మెల్యే దాసరికి పాలాభిషేకం

### - 50 లక్షల డిఎమ్ఎఫ్‌టి నిధులు మంజూరు చేసినందుకు హర్షం

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండల కేంద్రంలో జగదాంబ సెంటర్‌లో మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, టిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ..... జెండా చౌరస్తా నుండి ఓగ్రెగడ్డ వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని కోరగా వారు వెంటనే స్పందించి డిఎమ్ఎఫ్‌టి నిధుల కింద 50 లక్షల సిసి రోడ్డు మంజూరు చేసి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి గ్రామ ప్రజలు రుణపడి ఉండాలని ఎమ్మెల్యేకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, మార్కెట్ కమిటి డైరెక్టర్ బోడకుంట నరేష్, కన్వీనర్ డాక్టర్ సతీష్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, ఆలయ కమిటి డైరెక్టర్ చింతం వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి చింతం మొగిళి, రైతుబంధు గ్రామ అధ్యక్షులు బోడకుంటి మహేందర్, టిఆర్ఎస్ నాయకులు బుద్దె పోసెట్టి, వంగ రాయమల్లు, రామునేని సునీల్, ముద్దసాని చేరాలు, బుద్దె కుమార్, గోపతి ఎర్ర మల్లయ్య, నూతి శంకర్, పడాల మల్లయ్య, కొండ్ర లక్ష్మణ్, రాచర్ల కుమార్, అమడగోని కుమార్, గడ్డం సురేష్ తదితర నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### -బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి

**మానకొండూరు,ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు, యువతకు నిరుద్యోగ భృతి అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి అన్నారు. మంగళవారం బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బీజేవైఎం మండల అధ్యక్షులు భాషబోయిన ప్రదీఫ్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని కోరుతూ మండల తహసీల్దార్ లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి పాల్గొని మాట్లాడుతూ యువకులు నిరుద్యోగులు పోరాడి బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఉద్యోగ నియామకాలు కేసీఆర్ నియమించలేదని ఆరోపించారు. నిరుద్యోగులు, విద్యార్థలు కోచింగ్ సెంటర్లలో ప్రైవేట్ హాస్టల్లో ఫీజుల కట్టలేక తీవ్రమైన అవస్థలు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు



చెల్లిస్తామని హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి మొత్తం రూ.3016 చెల్లిస్తామని 48 నెలలుగా ఒక్కో నిరుద్యోగికి ఒక లక్ష 44వేల768రూపాయలు వెంటనే చెల్లించాలి. లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, అప్పని తిరుపతి, ప్రధాన కార్యదర్శి పొన్నాకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కత్తి ప్రభాకర్‌గౌడ్, మాదాసు రమేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, బీజేవైఎం నాయకులు మర్రి ఆంజనేయులు, కత్తి రాకేష్, అభిలాష్, ఆశ్వంత్ తేజ, పొలవేణి అనిల్,నిఖిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్**

మంథని - ప్రభాతవార్త

ప్రభుత్వం అవలంబిస్తున్న రైతువ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు మంథని నియోజకవర్గం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో నిర్వహించే రైతు నిరసన కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని రైతులు, కాం గ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ కోరారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఆయన రైతు నిరసన సభాస్థలిని పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిపిసిసి పిలుపు మేరకు నిర్వహించే రైతు నిరసన కార్యక్రమానికి ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ముఖ్యఅథితిగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గంలోని రైతులతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయ కులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ కాం గ్రెస్ నాయకులు శశి భూషణ్‌కాచే, రాంరాజశేఖర్, దొనగొర్ల శ్రీనివాస్‌యాదవ్, మద్దెల రాజయ్య, తోకల మల్లేశ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, కుడుదుల వెంకన్న, ఎరుకల మధు, ఇందారపు అనిల్ పాల్గొన్నారు.




# ఆర్డీవో కార్యాలయం డిపివోను సన్మానించిన తెలంగాణ జాగృతి

మంథని - ప్రభాతవార్త



మంథని ఆర్డీవో కార్యాలయంలో డిపివోగా విధులు నిర్వహిస్తున్న తూము రవిందర్ పెద్దపల్లి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ ్స అసోషియేషన్ అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా మంగళవారం మంథనిలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ ్స సమస్యల సాధనకోసం మరింత కృషిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు సంగ్రామ్‌సింగ ఠాకూర్, పిఆర్‌టియు జిలా ్ల అద్యక్షుడు కర్రు సురేశ్, కుమార్, ధనంజయ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో వ్యాసరచన పోటీలు

మానకొండూరు, ప్రభాతవార్త :



మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో నెహ్రూ యువ కేంద్ర, యువతరం యూత్ అసోసియేషన్ సదాశివపల్లి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ లో భాగంగా స్వచ్ఛత శ్రమదానం పై వ్యాసరచన పోటీలు మంగళవారం నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జి అన్విత ప్రథమ బహుమతి, ఏ లక్ష్మీప్రసన్న ద్వితీయ బహుమతి, బి సంజన తృతీయ బహుమతి తెలుపొందారు. ఈ కార్యక్రమానకి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో అంబటి వేణు, స్పెషల్ ఆఫీసర్ స్వప్న గెలుపొందిన విద్యార్థుల కు షీల్డ్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో అంబటి వేణు మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమం నిర్వాహకులు జాతీయ యువజన వాలంటరీ బుస రాజేష్ ను ఎంఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో జర్తి శ్రీనిధ్, యువతరం యూత్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత బంధు యూనిట్ల పంపిణీ చేసిన-ఎంపిపి

రామగిరి, నవంబర్29, ప్రభాతవార్త




దళితులు సమాజంలో అన్ని వర్గాలవారితో ఎదిగి ఆర్థిక పరిపుష్ఠిని సాధించాలని రామగిరి ఎంపిపి ఆరెళ్ళి దేవక్క మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళిలే మంగళవారం మండల ప్రజా పరిషత్తు కార్యలయంలో మండలంలోని లొక్కకేసారం గ్రామంకు చెందిన బొంకురి నర్సమ్మ, మొగిలి, ఇద్దరు లబ్దిదారులకు దళిత బంధు పథకం ద్వారా మంజూరైనా యూనిట్లను (ట్రాక్టర్లును) జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ ఆదేశాలతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికే ఆదర్శంగా దళిత బంధు పథకంను ప్రవేశపెట్టారని అన్నారు. దీంతో దళితుల్లోంచి ఆనదం వ్యక్తమైతుందన్నారు. ఈ ఆవకాశంను దళతు ఉపయోగించుకొని ఆర్థిక పరిపుష్ఠిని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఇనుముల రమేష్,సీనియర్ అసిస్టెంట్ రవి, షరీష్, తదితరులున్నారు.

# రచ్చపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

మంథని రూరల్ - ప్రభాతవార్త



వివిధ ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్సపొంది జడ్పీ చైర్మన్ కార్యలయం ద్వార ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులకు మంజూరైన చెక్కులను మంగళవారం జడ్పీచైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు రచ్చపలి ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కనవేన శ్రీనివాస్, ఎంపిటిసి మిరియాల ప్రసాదరావు ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీచేశారు. గ్రామానికి చెందిన సాదుల రాకేశ్‌కు మంజూరైన రూ.14,000 చెక్కును వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం సదానందం, మంథని ముని ్సపల్ కౌన్సిలర్లు సీపతి బానయ్య,పాపారావుతో పాటు గ్రామస్థులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో యువకుల ఘర్షణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీలోని ఆర్ఆర్ మద్యం షాపులో ఇద్దరు యువకులు మద్యం తాగి గొడవపడ్డారు. పులి రాజు అనే వ్యక్తిపై జావిద్ అనే యువకుడు బీరు సీసాతో దాడి చేయడం జరిగింది. ఈ ఘటనలో రాజు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని సింగరేణి డిస్పెన్సరీ 3 ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు. రాజు ఓసిపి 1లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సంఘటన స్థలానికి గోదావరిఖని టూటౌన్ పోలీసులు చేరుకొని పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజక వర్గ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



మహాజన సోషలిస్ట్ పార్టీ రామగుండం నియోజక వర్గ సమావేశం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ అధ్యక్షులు మహ్మద్ ఘని అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముఖ్య అతిథులుగా నియోజక వర్గ ఇన్‌ఛార్జి మంద రవి కుమార్, కార్పొరేషన్ ఇన్‌ఛార్జిగా పల్లె బాబు హాజరయ్యారు. అనంతరం 50 డివిజన్ల కమిటీల ఇన్‌ఛార్జిలను నియమించారు. తిలక్‌నగర్ పట్టణ కమిటీ అధ్యక్షులుగా మహ మ్మద్ ఘని, రామగుండం కమిటీకి కాశిపేట రాజయ్య, ఎన్టీపీసీ కమిటీకి ఈదునూరి కొమురయ్య, 5వ ఇంక్లయిన్ కమిటీకి బోయరాజు, లక్ష్మినగర్ కమిటీకి ఏలూరి రాంబాబు, గంగానగర్ కమిటీకి మడిపల్లి దశరథం, రాంనగర్ కమిటీకి గద్దల అనిల్ కుమార్, ఎల్‌బినగర్ కమిటీకి కాంపలి ్ల శ్రీనివాస్, గౌతమీనగర్‌కు పల్లె బాపు, యైటింక్లయిన్‌కాలనీకి మంద రవి కుమార్‌లను నియమించారు.

# మల్లన్నపేటలో మల్లికార్జున స్వామికి ఘనంగా బోనాలు

**సమర్పించిన మాజీ ఎంపిసి వైస్ చైర్మన్ గంగాధర్**

గొల్లపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో మంగళవారం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఒగ్గొళ్ల జగ్గు డమరుక నాదాల మధ్య, శివశత్తుల పూనకాలతో, స్వామివారికి కన్నుల పండుగగా, ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ జాతర ఉత్సవాల సందర్భంగా మాజీ ఎంపిసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. జగిత్యాల జిల్లాలోని భక్తులే కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. స్వామివారి ఉత్సవంలో భాగంగా వచ్చిన భక్తులు బోనం వండి నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. కొత్తగా పండించిన



వడ్లనుండి వచ్చిన బియ్యాన్ని బోనం వండి నైవేద్యంగా చెల్లించుకుంటారు భక్తులు. గొల్ల కురుమలకు ఆరాధ్య దైవంగా భావించే శ్రీ మల్లికార్జునస్వామిని అన్ని వర్గాల ప్రజలు ఘనంగా బోనాలు తీసి మొక్కులు చెల్లించి, తమ పిల్లపాప, పాడిపంటలు బాగుండాలని మొక్కులు చెల్లించుకుంటారు.

# రామగుండం ఎమ్మెల్యేకు వాస్తు సెగ?

**- క్యాంప్ ఆఫీస్‌కు దారి మళ్లింపు - ఏడు వారాలు గుండు తీస్తున్న వైనం**
**- కథలు కథలుగా చెప్పుకుంటున్న ప్రజలు**






**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం శాసన సభ్యులు కోరుకంటి చందర్ వాస్తు దోష పరిహారంలో దారులు వెతుకుతున్నట్లు కనిపిస్తుంది. 2018లో జరిగిన ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ప్రతి నియోజక వర్గంలో ఆ ఎమ్మెల్యేకు ఒక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రతి నియోజక వర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నిర్మించడానికి ఒక కోటి రూపాయలు కూడా ప్రభుత్వ పరంగా మంజూరు చేసింది. ఈ మేరకు అప్పటి రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ కోటి రూపాయలు సకాలంలో సద్వినియోగం చేసుకున్నారు. గోదావరిఖని మెయిన్ రోడ్డు దారిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సింగరేణి సంస్థ వారి భూమి ప్రభుత్వ ప్రతిపాదనలు పంపించి కేటాయించిన స్థానంలో ఒక మంచి హంగులతో క్యాంప్ ఆఫీస్ నిర్మించారు. దాదాపు ఒక ఆరు నెలలు ఆయన అందులో ఉండగానే ఎన్నికలు రావడం ఆ ఎన్నికల్లో కోరుకంటి చందర్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అప్పట నుండి ఆ క్యాంప్ కార్యాలయంలోనే ఉంటున్నారు. ఈ మధ్య కాలంలో ఎవరన్న కోరుకంటి చందర్‌కు జ్యోతిష్యం చెప్పారా... మరి ఎవరైనా వాస్తు శాస్త్రంతెలిసిన పండితులు వచ్చారా తెలియదు కానీ హఠాత్తుగా ఆ క్యాంప్ కార్యాలయం ఆ వరణలో మధ్య భాగంలో అడ్డంగా గోడలు నిర్మించారు. మళ్లీ ఎవరు ఏమి చెప్పారో మళ్లీ ఆ గోడల పని పూర్తి చేశారు. ఈ లోగా మరే పండితులు ఏమి చెప్పారో తెలియదు కానీ అప్పటి వరకు మెయిన్ రోడ్డుకు ఉన్న ప్రధాన దారిని మూసివేశారు. దీంతో ప్రజల్లో ఏమీ ఇలా చేశారని గుసగుసలు మొదలయ్యాయి. ఇప్పుడ ఆ ప్రధాన గేట్ పూర్తిగా బంద్ చేశారు. అక్కడ ఒక పోస్టర్ కూడా అంటించారు. అనివార్య కారణాల వల్ల ఈ దారిని మూసివేశామని, ప్రజలు గమనించి ఆ వాటర్ ట్యాంక్ పక్క నుంచి దారిని ఏర్పాటు చేశామని తెలియజేశారు. అంటే రోడ్డు మీద ఉన్న గేట్ మూసివేయడం వల ఏమి రానుందో ఇలా రోడ్డుతో ప్రధాన గేట్ వల్ల గడిచిన ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఏమి నష్టపోయారని ప్రజలు, ప్రముఖులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు సైతం ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. విశాలంగా ఉన్న సుమారు 16గుంటల స్థలంలో టిఆర్ఎస్ పార్టీ రూపొందించిడిజైన్‌తో ఒక ఇంజనీర్‌గా అనుభవం ఉన్న సోమారపు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ భవనం ఎందుకు ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాలుగు సంవత్సరాల తరువాత కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్నారని కొంత మంది జోకులు చేసుకుంటున్నారు. ప్రజలు కూడా ఒక రకమైన చర్చ చేస్తున్నారు. ఇక ఈ మధ్య కాలంలో తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి తల వెంట్రుకలను ఇస్తూ ఇలా ఏడు వారాల పాటు తిరుపతి దేవస్థానంకు వెళ్లి స్వామి వారిని దర్శించుకొని వస్తే అన్ని దోషాలు పోతాయన్న నమ్మకంతో ఈ కొత్త రకమైన ప్రయోగాలు చేస్తున్నారు. ప్రతి శనివారం ఈ తిరుపతి యాత్ర చేస్తున్నారు. అంతకు ముందు ఇక్కడి రామగుండంలోని గుట్టపైకి వెళ్లి వచ్చి ఇలాగే బోడ గుండు తీసుకొని మొక్కుకున్నారు. మరి ఆ యజ్ఞం ఎక్కడికి వచ్చిందో తెలియదు కానీ తాజాగా ఈ పూజలు ఎందుకు చేస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. ఒక బాధ్యత గల ప్రజాప్రతినిధులు ఎవరైనా ఇలాంటి ఆచారాలు, వ్రతాలు, పూజలు నిర్వహిస్తే ప్రజల మనిషి గనక ఎందుకు ఇలా చేస్తున్నారు మా నాయకుడు అని సాధారణంగా చాలా మంది ప్రజాస్వామ్య వాసులలో రక రకాల ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. గత సంవత్సరం ఇదే విధంగా ఒక అగ్ని గుండంలో దూకి రెండు కాళ్లు కాలిపోయాయి. అప్పుడు దాదాపు మూడు, నాలుగు నెలల పాటు ఇబ్బందులు ఎదురయ్యాయి. అదంతా ప్రజలు మరిచిపోక ముంద ఇలాంటి ప్రయోగాలు ఎందుకు అని కొందరు అభిప్రాయ పడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ మా ఎమ్మెల్యే గారు చేసే దీక్ష ఫలించాలని కూడా కొందరు ఆయన అభిమానులు, అనుచరులు కోరుతున్నారు.

# అపరిశుభ్ర వాతావరణంలో కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాల

**- ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులే కదా... అనే నిర్లక్ష్యమా**
**- పేద విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎవరికి అవసరం లేదా**

**సిరిసిల్ల, ప్రభాతవార్త:** భావి భారత పౌరులను తీర్చిదిద్దే మన పాఠశాలలు.. బడిలో తరగతి గదులు అపరిశుభ్రంగా దుమ్ము ధూళితో చెత్తా చెదారంతో నిండిపోతున్నాయి. తరగతి గదిలో కనీసం ఊడ్చేవారు లేరు. టీచర్ల, స్టాఫ్ రూమ్ కూడా దుమ్ముతో నిండిపోయింది. సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య ప్రాథమికోన్నత పాఠశాలలో అపరిశుభ్ర వాతావరణంలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలలో సుమారు 580 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులు ఉపయోగించే టాయిలెట్ల ప్రక్కనే మధ్యాహ్న భోజన వంటశాల ఉంది. పాఠశాలలో ఎక్కడికక్కడే తరగతి గదులలో దుమ్ము, ధూళితో నిండిపోయి ఉంది. విద్యార్థులు ఉపయోగించే టాయిలెట్ల సెప్టిక్ ట్యాంకు నిండిపోయి చాలా రోజుల నుండి దుర్వాసన వెదజల్లుతోంది. వాటిని శుభ్రం చేసేవారే లేరు. దాని పక్కనే కూర్చుని పిల్లలు స్టడీ అవర్స్ చదువుతున్నారు. దాని నుండి వచ్చే వ్యర్థాలు స్కూల్ నుండే గేటు బయట వరకు రోడ్డుదాక మురుగునీరు పారుతుంది. దాంట్లో నుండే అంతమంది విద్యార్థులు, ఉపాధ్యాయులు భోజనాలు చేస్తూ తిరుగుతూ ఉన్నారు. ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులే కదా... అనే నిర్లక్ష్యమా... పేద విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎవరికి అవసరం లేదా.. కొద్ది రోజుల క్రితం ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు డెంగ్యూ జ్వరం వచ్చి ప్లేట్లెట్స్ తగ్గి ఆసుపత్రి పాలయ్యారు. ఈ దుస్థితికి కారణం ఎవరు..? మన ఊరి– మన బడి అని గొప్పగా చెప్పే ప్రభుత్వ అధికారులు పట్టించుకోరా... పాఠశాలల్లో పారిశుధ్య పనులు చేపట్టాలన్న ఉత్తర్వులు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. జిల్లా విద్యాధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శ ఉంది. అరకొర వేతనంతో బడుల్లో పనిచేస్తున్న స్కావెంజర్లను ప్రభుత్వం తొలగించింది. దీంతో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. దుమ్ము ధూళితో బడులు అపరిశుభ్ర వాతావరణంలో కొట్టు మిట్టాడుతున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు దుమ్ము ధూళితో దుర్వాసనతో సావాసం చేస్తున్నారు. దీంతో ఏమీ చేయలేక తలాకొంత పోగేసుకుని పాఠశాలను పరిశుభ్రం చేయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. పాఠశాలలో పరిశుభ్రతపై సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడం, మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో పాఠశాలలను శుభ్రం చేయాల్సిన పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీలు పట్టించుకోక పోవడంతో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో అపరిశుభ్రత నెలకొంది. గతంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నియమింపబడ్డ స్కావెంజర్లను ప్రభుత్వం 2019లో తొలగించారు. అప్పటి నుంచి ప్రభుత్వ బడులలో పరిశుభ్రత బాధ్యత స్థానిక సంస్థలైన పురపాలక సంఘాలకు, గ్రామ పంచాయతీలకు అప్పగించింది. చాలా వరకు గ్రామ పంచాయతీలు వీధులను పరిశుభ్రం చేయడానికి సిబ్బంది కొరతను వారు ఎదుర్కొంటున్నారు. మరికొన్ని చోట్ల పని ఉందన్న ఒత్తిడి సాకుతో పారిశుధ్య కార్మికులు పాఠశాలలకు వెళ్లడానికి ససమేరా అంటున్నారు. దీని ఫలితంగా సర్కారు బడులు అపరిశుభ్రతకు నిలయాలుగా తయారవుతున్నాయి. విద్య సంస్థల్లో స్కావెంజర్లను నియమించుకోవడానికి గ్రామపంచాయతీల నుంచి ప్రతినెలకు కొంత నగదు ఇప్పిస్తామని అధికారులు చెబుతున్నా చాలా గ్రామపంచాయతీలలో తమ సిబ్బందికే జీతాలు ఇచ్చేందుకు ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 114 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఆయా ప్రభుత్వ బడులలో సుమారు 42 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో గతంలో స్కావెంజర్లను తొలగించడంతో పరిశుభ్రత నిర్వహణ పరంగా సమస్యలు అధికంగా ఉత్పన్నమవుతున్నాయి. కోవిడ్ సమయంలో పారిశుధ్య కార్మికులు మొక్కుబడిగా పనులు చేపట్టారు. ప్రస్తుతం పాఠశాలల వైపు మున్సిపల్ అధికారులు పరిశుభ్రతపై పర్యవేక్షణ చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పారిశుధ్య కార్మికులు రాకపోవడంతో కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులే నెలనెలా కొంత విరాళంగా పోగేసుకుని ప్రైవేటు వ్యక్తులను నియమించుకున్నారు. డబ్బులు జమకాని పాఠశాల్లో విద్యార్థులు, సిబ్బంది ఎవరికి వారే శుభ్రం చేసుకుంటున్నారు. ప్రతి పాఠశాలలో స్కావెంజర్‌ను నియమించని పక్షంలో ప్రభుత్వ పాఠశాలలు అపరిశుభ్రంగా మారి రోగాలకు నిలయంగా మారే అవకాశం ఉంది.





# అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం





**కోరుట్ల, ప్రభాతవార్త :** సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని స్థానిక శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో సుబ్రహ్మణ స్వామి కళ్యాణ మహోత్సవ అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం సుబ్రహ్మణ స్వామి మూలవిరాట్టుకు భక్తులు సామూహికంగా పాలాభిషేకం చేయగా, ఆలయ కమిటీ, కంఠేశ్వర సేవా సమితి సంయుక్త నిర్వాహణలో శ్రీవల్లీ, దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం చేపట్టారు. ఆలయంలో అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచాతాభిషేకాలు నిర్వహించారు. షష్టి రోజున కుజ దోషం, వివాహం కానీవారు పాలాభిషేకం చేయడం ద్వారా దోషాలు తొలిగి కోరికలు నెరవేరుతాయని అర్చకులు రాముశర్మ తెలిపారు. అనంతరం స్వాములకు, భక్తుకలు గుండేటి నాగారజు-రాధ దంపతులు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, మరిపెల్లి రవిగౌడ్, సాయిగోపాల్, జుంబర్తి రమేష్, శ్రీరాముల శ్రీనివాస్, కాసు క్రాంతి, వెంకటేశ్వర్‌రావు, యాగండ్ల శ్రీనివాస్‌గౌడ్, జితేందర్, ఎంపీపీ తోట నారాయణ, గడ్డం మధు, సత్యపాల్, రాచమడుగు శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే కోరుకంటి పర్యటన

**పాలకుర్తి, ప్రభాతవార్త:** రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బుధవారం పాలకుర్తి మండలతంలో పర్యటిస్తున్నారు. కొత్తపల్లి గ్రామంలో డిఎంఎఫ్‌టి నిధులతో నిర్మించిన రోడ్డును ప్రారంభించనున్నారు. అలాగే పుట్నూరు గ్రామ పంచాయతీలో కొత్తగా నిర్మించినటువంటి గ్రామ పంచాయతీ భవనానికి , అలాగే గుడిపల్లి గ్రామ పంచాయతీ, వీటికి తోడు గుంటూరు పల్లెలో కూడా గ్రామ పంచాయతీ నూతన భవనాలను చందర్ ప్రారంభించనున్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబంధిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసి బ్యాంకర్‌లు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి జిల్లాలో ఉన్న బ్యాంకర్లు, జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వశక్తి సంఘాల రుణాలు రికవరీ, పిఎం స్వానిధి రుణాలు, ఎఫ్‌పీవోల ఏర్పాటు, ఇతర అంశాలపై డిసిసి, డిఎల్ఆర్‌సి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, లీడ్ బ్యాంక్ మెనేజర్ వెంకటేష్, వివిధ బ్యాంక్ మెనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు. జిల్లాలో ఎఫ్‌పిఓల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం నాబార్డుకు సంబంధించిన జిల్లా 2023-24 రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# రాజకీయ పార్టీ మహిళ అధ్యక్షురాలిపై దాడి సరికాదు

- షర్మిల పాదయాత్రకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలం
- వైఎస్ విగ్రహం ధ్వంసం చేయడం హేయమైన చర్య
- వైఎస్ విగ్రహాన్ని పునఃప్రతిష్ట చేయాలి - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణలో రాజకీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఒక మహిళా ఉండకూడదా అని మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నేత, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల తీరుపై ప్రశ్నించారు.జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో మంగళవారం జీవన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రజస్వామ్య బద్ధంగా పాదయాత్రలు చేపడితే అన్నీ అనుమతులున్నా పోలీసులు అడ్డుకోవడం విచారకరమన్నారు. రాజకీయాల్లో ఆరోపణలు,ప్రత్యారోపణలు సాధారణమని చెబుతూ అసత్య ఆరోపణలు చేస్తే చట్టపరంగా చర్యలకు ఉపక్రమించాలి కానీ ఆడబిడ్డ అని చూడకుండా భౌతిక దాడులకు దిగడం సరైన పద్ధతి కాదన్నారు. వైఎస్ షర్మిలపై వరంగల్‌లో జరిగిన దాడిని జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. వైఎస్ షర్మిల చేపట్టిన యాత్రకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు.అధికార పార్టీ నాయకులు పోలీసులు ఉండగానే షర్మిల వాహనానికి నిప్పు పెట్టడం సహించరానిదన్నారు. ప్రజాప్రస్థానం పేరుతో వైఎస్ షర్మిల చేస్తున్న పాదయాత్రలో భాగంగా అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరులు వైఎస్‌ఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు.షర్మిల పాదయాత్రను అడ్డుకోవడం, దాడులు చేయడం ఇదేం సంస్కృతని జీవన్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. విగ్రహం ద్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని,వైఎస్ విగ్రహాన్ని పునఃప్రతిష్ట చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉచిత కరెంటు,రైతుల పంటలకు మద్దతు ధర,ఆరోగ్యశ్రీ, ఉచిత వైద్యం,విద్యార్థులకు ఫీరియింబర్స్‌మెంట్‌తో ఉన్నత విద్య అందించిన ఘనత వైఎస్‌ఆర్ దేనని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వివరించారు.24 గంటల విద్యుత్ సరఫరా చరేసే ట్రాన్స్ఫార్మర్ ఒక్కటి ఉందని నిరూపిస్తే సిఎం కు క్షరాభిషేకం చేస్తానని ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు.ఆడబిడ్డ పార్టీకి అధ్యక్షురాలుగా ఉండకూడదా అంటూ భూర్జున మనస్తత్వంతో మీకు మాత్రమే పాలించే అర్హత ఉందా అని కేసిఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును జీవన్ రెడ్డి ప్రశ్నించారు.వైఎస్ విగ్రహం ద్వంసం చేయడమంటే రైతులు,మహిళలు,విద్యార్థుల మనోభావాలను దెబ్బతీయడమే అవుతుందని,ద్వంసం చేసిన వైఎస్ విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.రైతులకు ఉచిత విద్యుత్,గ్రామాల్లో కల్లంకాడ హమాలీ తప్ప,తాలు లేకుండా వడ్లనూ మద్దతు ధరకు వైఎస్ పాలనలో చేశారని చెప్పారు.ఏకమొత్తంగా రుణమాఫీ చేసి రైతుల్లో ఆత్మ స్థైర్యం నింపారని,మహిళలకు పావలా వడ్డీకే రుణాలు,ఆరోగ్యశ్రీ అమలు చేసిన ఘనత వైఎస్‌ఆర్‌దేనని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు.వైఎస్ హయాంలో సిలిండర్ ధర పెరిగితే మహిళలపై భారం పడొద్దని రాష్ట్ర ప్రభుత్వమే పెరిగిన ధరను భరించిందని గుర్తుచేశారు.అర్హత ప్రాతిపదికన ఇల్లులేని నిరుపేదలకు వైఎస్ ఇళ్లు ఇచ్చారని,టీఆర్ఎస్ డబుల్ బెడ్రూం కనపడుతలేవని ఆరోపించారు.సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేంధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కళ్లెపల్లి దుర్గయ్య,మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేంధర్,పుప్పాల అశోక్,మాజీ ఎంపిపి ధర రమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు,చందా రాధాకిషన్,రజినికాంత్ తదితరులు ఉన్నారు.

# అల్ఫోర్స్‌లో మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ గోడ ప్రతుల అవిష్కరణ



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** గణిత శాస్త్రం చాలా ప్రాముఖ్యమైనదని అల్ఫోర్స్ విద్యసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యసంస్థల కేంద్ర కార్యాలయంలో అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ (అమాట్) గోడ ప్రతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస రామనుజన్ భారతదేశ చాలా గర్వించదగ్గ గణిత శాస్త్రవేత్త అని అన్నారు.భారతదేశ గణిత రంగానికి వారు చేసిన సేవలు చారిత్రాత్మకమైనవని,ఆదర్శనీయమైనవని తెలిపారు.చిన్నతనం నుంచి రామానుజన్ గణితం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి గణితశాస్త్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసారని పేర్కొన్నారు.నేటికి రామానుజన్ నిర్దేశించినటువంటి పలు నియమనిభందనలు చాలా ఆచరణలో ఉన్నాయని, వివిధ దేశాల్లో చాలా గొప్పగా అమలుచేస్తూన్నారని పేర్కొన్నారు. రామానుజన్ విశిష్టతను,సేవలను విద్యార్థులకు తెలియజేయడానికై ప్రతి సంవత్సరం ఆయన జాపకర్థంగా విద్యార్థులకు ప్రతిభ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సంవత్సరం కూడా అదే స్ఫూర్తితో పరీక్షను నిర్వహించడానికి అన్ని సన్నహాలు చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద మాథ్స్ ఒలంపియాడ్ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్నామన్నారు.ఈ పరీక్షను 6 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు రెండు విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .మొదటి విడత డిసెంబర్ 4వ తేదీన,రెండవ విడత 18వ తేదిన రాష్ట్రంలోని అన్ని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహిస్తామని వెల్లడించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 22వ తేదిన శ్రీనివాసన్ రామనుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో పాల్గొనే ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను, నగదు పారితోషికాలను ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ పరీక్షకు ఎటువంటి రుసుము లేదని తెలిపారు.విద్యార్థులు ప్యాడ్, పెన్, పెన్సిల్, పాఠశాల నుండి ధృవీకరణపత్రం లేదా ఐడి కార్డు తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే వారు గంటకు ముందు సంబంధిత కేంద్రంలో ఉండాలని సూచించారు.ఈ అవకాశాన్ని విద్యార్థులందరు సద్వినియోగం చేసుకొని గణితశాస్త్రం పట్ల పట్టు సాధించాలని ఆకాంక్షించారు. వివరాలకు 9160294441, 9398230614, 9246934441 ఫోన్ నంబర్స్‌లో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్య సంస్థల సిబ్బంది, పరీక్ష నిర్వహికులు పాల్గొన్నారు.

# పాశ్చాత్య సంస్కృతి దేశం ఉనికి ప్రమాదం

- సామాజిక సమరసత వేదిక ప్రాంత కన్వీనర్ అప్పాల ప్రసాద్

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** పాశ్చాత్య సంస్కృతి దేశం ఉనికి ప్రమాదం అవుతుందని సామాజిక సమరసత వేదిక ప్రాంతం కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. నైజం విముక్త తెలంగాణ స్వాతంత్ర అమృతోత్సవాలలో భాగంగా యువ సమ్మేళనం మంగళవారం సాయి మణికంఠ ఫంక్షణ్ హాల్‌లో నిర్వహించారు.ప్రధాన వక్తగా అప్పాల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్త మాట్లాడుతూ పొరుగు దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ 3ట్రిలియన్ డాలర్ల లావదేవిలతో అగ్రగామిగా దూసుకుపోతుందన్నారు. భిన్నతంలో ఏకత్వమే జాతీయ జీవన విధానంగా ఉన్న దేశం ప్రపంచ దేశాలకు అదర్శ ప్రాయమవుతుందన్నారు.చాల దేశాలు అవతరించడానికి పూర్వమే భారతదేశం ఉనికిలో ఉందని అన్నారు.ఎన్నో దేశాల సంస్కృతులు కాల గర్భంలో కలిసి పోయినప్పటికి సనాతన సంస్కృతి సంప్రదాయాలతో అస్తిత్వాన్ని కాపాడుకున్న దేశం ప్రపంచంలో భారత్ మాత్రమే అన్నారు. స్వామి వివేకానందుని లాంటి పుణ్య పురుషులు అవతార మూర్తులకు జన్మనిచ్చిన దేశాన్ని ప్రస్తుతం పాశ్చాత్య పొకడలతో పెడదారి పటిస్తున్న దుష్ట చర్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో న్యూరో పిజిషయన్ మంజూష,నిరంజనాచారి చేపురి అశోక్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## అనుక్షణం సిసి కెమెరా నిఘాలో కొండగట్టు ఆలయం



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన 48 సిసి కెమెరాల ద్వారా హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు నేరుగా అనుసంధానం చేయగా, ఇక్కడ ఆలయంలో ముఖ్యమైన చోట్ల ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా హైదరాబాద్‌లోను, ఇటు మల్యాల పోలీస్ స్టేషన్‌లో కూడా అనుసందానించడంతో కొండగట్టు ప్రతి క్షణం సిసి నిఘా నీడలో ఉంటుంది. కాగా ఈ నడుమ కోతులు, ఇతర సమస్యలతో కొన్ని సిసి కెమెరాలు పని చేయకపోవడంతో వాటిని వెంటనే వినియోగంలోకి తేవాలని దేవస్థానం అధికారులకు పోలీసులు సూచించగా మంగళవారం రోజు ఆలయంలో సిసి కెమెరాలు అన్ని నిరంతరం పనిచేసేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇకపై కొండగట్టు ఆలయంలో సిసి నిఘా తీవ్రంగా ఉంటుందని మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తెలిపారు.

## విధి నిర్వహణలో 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** విధి నిర్వహణలో 24గంటలు అప్రమత్తంగా ఉండాలని గ్రీన్ హెల్త్ సర్వీసెస్ విభాగం ప్రత్యేక బృదం అనిల్ ప్రకాష్ అన్నారు. మంగళవారం 108,102,1962 అంబులెన్స్ ఈ ఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ అధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అనంతరం రికార్డులను తనిఖి,మానిటర్,పల్సాక్స్ మీటరు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఏమైన మరమ్మత్తులు ఉన్నచో తమ దృష్టికి తీసుకవచ్చి తక్షణమే రిపేరు చేయించుకోవాలని వాహనాలను పవర్ పాయింట్‌లో నడుపుతూ కేఎంఎల్ పెంచాలని అన్నారు.ట్రాపిక్ రూల్స్ పాటించాలని తెలియజేశారు.తనీఖిల బృందంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్లిట్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ ఇమ్రాన్,ఏఎప్ శ్రీనివాస్,108 సిబ్బంది పెద్ది శ్రీనివాస్, వడ్నాల అనిల్, మామిడాల అంజనేయిలు, శ్రీకాంత్, దేవయ్య పాల్గొన్నారు.

## ఘనంగా సీవిఎమ్ హాస్పిటల్ 3వ వార్షికోత్సవం

**కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:** కార్పొరేట్ స్థాయి వైద్యం సామాన్యునికి సీవిఎమ్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుతున్నమని చైర్మన్ డాక్టర్ శ్రీదర్ అన్నారు.మంగళవారం కరీంనగర్ సీవిఎమ్ హాస్పిటల్‌లో మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీవిఎమ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ శ్రీదర్ మాట్లాడుతూ సామాన్యునికి అందుబాటులో ఆరోగ్యశ్రీ వైద్యంతో పాటు అన్ని రకాల వైద్య సేవాలను అతి తక్కువ ఫీజుతో అందుబాటులో ఉంచమన్నారు.హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సేవాలు అందిస్తున్నమన్నారు. ముఖ్యంగా 11 డిపార్ట్‌మెంట్స్‌తో వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గవర్నమెంట్, పెన్షనర్‌లకు, మెడికల్ రీయంబర్స్‌మెంట్ ప్రైవేట్ ఇన్సురెన్స్ కంపనీల క్యాఫ్‌లెస్ సదుపాయం ఉందన్నారు. గత మూడు సంవత్సరాలుగా హాస్పిటల్‌కి సహకరించిన అందరికి కృతజ్ఞాతలు తెలియజేశారు.



# దీక్ష దివాస్ తెలంగాణ ఉద్యమ చరిత్రలో మరిచిపోలేని రోజు

### - కేసీఆర్ సచ్చుడో... తెలంగాణ వచ్చుడో..

### - సిలివేరి చిరంజీవి...టిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు...

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తెలంగాణ ఉద్యమ చరిత్రలో 29 నవంబర్ 2009 దీక్ష దివాస్ మరిచిపోలేని రోజు అని టిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు సిలివేరి చిరంజీవి అన్నారు. దీక్ష దివాస్ రోజును పురస్కరించుకొని మంగళవారం సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో మండలంలోని టెక్స్‌టైల్ పార్కు ప్రధాన ద్వారం ముందు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు టిఆర్ఎస్(బిఆర్ఎస్) నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ నవంబర్ 29 తెలంగాణ ఉద్యమ చరిత్రలో మరిచిపోలేని రోజని, ఆ మాటకొస్తే తెలంగాణ మలిదశ ఉద్యమానికి ప్రాణం పోసిన రోజని తెలిపారు. ఉద్యమ నేత కేసీఆర్ 2009లో నవంబర్ 29న స్వరాష్ట్ర సాధన కోసం, కరీంనగర్ అలుగునూర్ చౌరస్తాలో దీక్ష చేపట్టారని, కేసీఆర్ సచ్చుడో...తెలంగాణ వచ్చుడో... అంటూ ఆయన త్యాగనిరతిని చాటుతూ ఆయన చేపట్టిన దీక్ష, ప్రజల ఆకాంక్షల ముందు ఎంతటి వారైనా మోకరిల్లక తప్పదని నిరూపించి, ఢిల్లీ సర్కార్‌ను సహితం కంపింపజేసిందన్నారు. అప్పటివరకు సాగుతున్న తెలంగాణ ఉద్యమానికి దీక్ష దివాస్ కొత్త ఊపిరి ఇచ్చి, ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఉరకలెత్తించిందన్నారు. కులాలు, మతాలు, పార్టీలు, చిన్నా పెద్దా అనే తేడా లేకుండా యావత్ తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమ నేత కేసీఆర్‌కు మద్దతుగా నిలబడ్డారని మాట్లాడారు. లాఠీలను, తూటాలను సైతం లెక్కచేయకుండా, తెలంగాణ ఉద్యమంలో ఇది అపురూపమైన ఘట్టం ఈ దీక్షా దివాస్ అని, దీక్ష దివాస్ నేటితో పదమూడేళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా, ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రైతు సెల్ మండల ఉపాధ్యక్షుడు కొక్కిరాల ఆగంరావు, దివ్యాంగ సమితి జిల్లా అధ్యక్షుడు, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దొంతినేని చంద్రరావు, పయ్యావుల వినయ్, చెన్నమనేని రాజేశ్వరరావు, బిగుల్ల సురేష్, మహమూద్ హోలీ, సిలివేరి స్టెప్పి, పిట్ల విన్నూబాబు, వెంకటేష్, రంజిత్, ప్రవీణ్, రాకేష్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# మినీ స్టేడియంను అందుబాటులోకి తేవాలి

### - కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త :**

గత ఎనిమిదేళ్లయినా వేములవాడ మినీ స్టేడియం నిర్మాణం పూర్తికావడం లేదని వెంటనే మినీ స్టేడియం పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి మినీ స్టేడియంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో 2012 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో రెండు కోట్ల 15 లక్షల రూపాయలతో స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, 2014లో స్పీకర్ మధుసూదనాచారి శంకుస్థాపన చేశారన్నారు. ఇప్పటికీ ఎనిమిది సంవత్సరాలు గడిచినా స్టేడియం నిర్మాణం పూర్తికాలేదని ఆరోపించారు. ఆనాడే కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకొస్తే ఆ నిధులతోనే స్టేడియం పూర్తయ్యేదని, ఇప్పుడు మళ్లీ అంచనాలు పెరిగి ప్రజాధనం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని, ఎప్పటివరకు నిర్మాణం పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అప్పుడే స్టేడియం నిర్మాణం పూర్తయి ఉంటే సీనియర్ సిటిజన్స్, మార్నింగ్ వాకర్స్‌కి ఎంతగానో ఉపయోగపడేదన్నారు. క్రీడాకారులకు, వాలీబాల్, షటిల్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఆడుకునేందుకు ఎంతగానో ఉపయోగపడేదన్నారు. ఈ ప్రాంత పాలకులకు ఎన్నికలు వచ్చినప్పుడే అభివృద్ధి గుర్తుకు వస్తుందా అని ప్రశ్నించారు. మినీ స్టేడియం పనులు జరగకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారిందని, వెంటనే మినీ స్టేడియం నిర్మాణం పనులు వేగవంతంగా చేపట్టి నిర్మాణం పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, నాయకులు చిలుక రమేష్, ఎర్రం దేవరాజు, వంగ పర్శరాం, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, తూమ్ మధు, కత్తి కనకయ్య, కూర దేవయ్య, కనికరపు రాకేష్, అక్కనపెల్లి నరేష్, కదిరే రాజ్‌కుమార్‌గౌడ్, వస్తాది కృష్ణగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, తంగేళ్ల గణేష్, కొలకాని రాజు, నాగుల విష్ణు, మామిడాల శ్రీకాంత్, గంటల ప్రకాష్, ఎర్రం ఆగయ్య, నాగుల మహేష్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - నూకలమర్రి జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థినులకు షీ టీమ్ అవగాహన కార్యక్రమం

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఏఎస్ఐ ఉమారాణి అన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థినులకు షీ టీమ్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఉమారాణి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. సైబర్ నేరాల గురించి విద్యార్థులు తమ ఇంట్లో ఉన్న తల్లిదండ్రులకు ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో మహిళలు హక్కులు, రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసినా, ర్యాగింగ్‌కు పాల్పడినా కఠిన చర్యలు ఉంటాయని, స్కూల్లో, కళాశాలల్లో, బస్టాఫ్ ఇతర నిర్మాణ ప్రాంతాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్‌లైన్ నెంబర్ 8712656425 లేదా షీ టీం ఎస్ఐ నెంబర్ 8712656424 లేదా డయల్ 100కు కాల్ చేయాలన్నారు. అదేవిధంగా షీ టీం పనివిధానం, ఫోక్సో యాక్ట్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిల వేధింపులుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో అంగన్వాడీ మూడవ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అంగన్వాడీ ఉపాధ్యాయురాలు అనిత ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, పుట్టినరోజు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నారులు, గర్భవతులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



# 4.50 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన ఎమ్మెల్యే

**వేములవాడ, ప్రభాతవార్త :**

అనారోగ్య కారణాలతో వైద్య ఖర్చులు భరించే ఆర్థిక స్థోమత లేని ఇద్దరు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.4.50 లక్షల విలువైన ఎల్‌వోసి చెక్కులను వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు మంగళవారం అందజేశారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన దుమ్ము రమేష్ ఇన్ఫెక్షన్ వ్యాధితో బాధపడుతుండగా రూ. 2 లక్షలు, చందుర్తి మండలం సనుగుల దేవుని తండాకు చెందిన ఎన్.గోపాల్ మెదడుకు రక్త ప్రసరణ వ్యాధితో బాధపడుతుండగా రూ.2 లక్షల 50 వేలు మొత్తం 4 లక్షల 50 వేల విలువైన రెండు ఎల్‌వోసి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే రమేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.5.75 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసినట్లు తెలిపారు.



# కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలి

**ధర్మపురి, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ గడపగడపకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశాన్ని మంగళవారం నిర్వహించగా పట్టణ అధ్యక్షుడు బెజ్జారపు లవన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మర్రిపెల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతీ బీజేపీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని, పార్టీ అభివృద్ధి కోసం కృషిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వెలికితీయాలని పేర్కొన్నారు. బండి సంజయ్ పాదయాత్రను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లాలో బండి సంజయ్ పాదయాత్ర జరిపే సమయంలో బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లి శ్రీనివాస్, బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, కస్తూరి శరత్, పోగుల గుండయ్య, కస్తూరి రాజన్న, పల్లెర్ల సురేందర్, స్తంభంకాడి శ్యాం పాల్గొన్నారు.



# ఇంటివద్దనే కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**రుద్రంగి, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను మంగళవారం లబ్ధిదారులు గొర్రె గంగు, బండారి లక్ష్మిల ఇంటివద్దకు వెళ్లి వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, తెరాస నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకం నిరుపేదలకు వరంలాంటిదని, ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులకు భరోసానిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నాయిని రాజేశం, కోడూరి రమేష్, లక్కాకుల రమేష్, స్వామి, గంగనర్సయ్య, మురళి, నర్సయ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో ఘనంగా దీక్ష దివస్

**-- తెలంగాణ మలిదశ ఉద్యమానికి కీలక మలుపు కేసీఆర్ దీక్ష**

**-- జమ్మికుంట టిఆర్ఎస్వీ నాయకులు**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

దీక్షా దివస్ సందర్భంగా టిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్వీ సేవా కార్యక్రమాల్లో భాగంగా జమ్మికుంట పట్టణంలో టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో దీక్షాదివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. టిఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ... కేసీఆర్ ఉద్యమ నాయకునిగా తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో అమరణ దీక్షకు దిగారన్నారు. 60 ఏళ్ళ తెలంగాణ పోరాటం గత పాలకులు విఫలయత్నం చేస్తున్న సందర్భంలో కేసీఆర్ దీక్ష ఉద్యమకారుల్లో గొప్ప స్ఫూర్తిని నింపిందని టిఆర్ఎస్వీ నాయకులు గుర్తు చేశారు. కేసీఆర్ దీక్ష తోనే యుపిఏ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం మొదటి ప్రకటన చేశారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అనేక ఉద్యమ కార్యాక్రమాలతో యుపిఏ ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి తెలంగాణ ఇవ్వక తప్పని పరిస్థితిని టిఆర్ఎస్ పార్టీ పోరాటం వల్ల సాధ్యం అయిందని అన్నారు. అదే స్ఫూర్తితో రాబోయే రోజులలో కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ కూడా విచ్చలవిడి విధానాలతో దేశంలో అరాచక పాలన సాగిస్తూ దేశ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న మోడీ, అమిత్ షాల నుంచి విముక్తి కలిగించేందుకు కేసీఆర్ నాయకత్వమే బలమైన ఆయుధం అని టిఆర్ఎస్వీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వీ నాయకులు అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు, ఆవుల తిరుపతి, తోడేటి మధు, కారింగుల రాజేందర్, గైకోటి రాజు, హరీష్, శ్రీకాంత్, దీపక్, మహేష్ పాల్గొన్నారు.



## మలిదశ ఉద్యమ అమరుడు పోలీస్ కృష్ణయ్య

**-- డిసెంబర్ 1న కిష్టయ్య సంస్మరణ సభను విజయవంతం చేయాలి**

**-- కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ ముదిరాజ్**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు పోలీస్ కిష్టయ్య సంస్మరణ సభను విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంటలో పోలీస్ అమరుడు కిష్టయ్య గోడపత్రికను పింగళి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మలిదశ ఉద్యమంలో అమరుడై తెలంగాణ సాధనలో తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలేసిన గొప్ప అమరుడు పోలీస్ కిష్టయ్య అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి కూడా తెలంగాణ సాధన కొరకు అమరుడైన పోలీస్ కిష్టయ్య జీవితం పది మందికి ఆదర్శమని, అలాంటి ఉద్యమ అమరుడిని మనం ఈ సందర్భంగా గుర్తించుకోని వారిని స్మరించుకోవడం అవసరమని ఆయన అన్నారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ఆదేశాల మేరకు డిసెంబర్ 1న రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అన్ని మండల కేంద్రాల్లో పోలీస్ అమరుడు కిష్టయ్య సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంస్మరణ సభను రాష్ట్ర అధ్యక్షులు అసెంబ్లీ దగ్గరలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు అలాగే ఉమ్మడి జమ్మికుంట మండల సంస్మరణ సభను జమ్మికుంట పాత మున్సిపాలిటీ దగ్గర ఉన్న అమరవీరుల స్థూపం వద్ద డిసెంబర్ 1న నిర్వహిస్తామని దీనికి ప్రతి ఒక్కరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పింగిళి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు చిట్ల నాగన్న, పుట్ట రాజు, జవాజీ చిరంజీవి, మహాంకాళి రాజు, అనిల్, రాజశేఖర్, మహేష్, శ్రీధర్ పాల్గొన్నారు.



## బిజెవైఎం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

బిజెవైఎం జిల్లా శాఖ పిలుపు మేరకు మండల తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియమకాలు చేపడుతామంటూ నోటిఫికేషన్లు జారీ చేసి దాదాపు సంవత్సరమవుతున్న ఇప్పటి వరకు ఏ ఒక్క ఉద్యోగం నియామకం జరగలేదు. నియామకాల జాప్యం వల్ల నిరుద్యోగులు విద్యార్థులు కోచింగ్ సెంటర్‌లో ప్రైవేటు హాస్టల్‌లో ఫీజలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి వాటిని భర్తీ చేయాలని భారతీయ జనతా యువ మోర్చా తరపున డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కైలాసకోటి గణేష్, బిజెవైఎం టౌన్ ప్రెసిడెంట్ రాచపల్లి ప్రశాంత్, జమ్మికుంట రూరల్ బిజెవైఎం అధ్యక్షులు వైద్య సాయి కిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి నవీన్, ఠాకూర్ రాజేష్, శ్రీవర్ధి అఖిల్, శ్రీవర్ధి ప్రవీణ్, జోర్క శ్రీను, కొలకాని అరవింద్, కనక సాయి తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన జడ్‌పి చైర్‌పర్సన్ విజయ

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట ప్రాంతీయ ఆసుపత్రి నందు డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు డిప్యూటిడిఎంహెచ్ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో పురుషుల కొరకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు (ఎన్ఎస్‌వి) శిబిరాన్ని జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ ప్రారంభించారు. శస్త్ర చికిత్స శరీరంలో విజయవంతంగా 90 మందికి వైద్యులు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్జన్లు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ హలీం, సివిల్ హస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ ముషం సురేష్, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సాజీద్, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈత చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన బొడిగే లింగయ్య (60) అనే గీత కార్మికుడు మంగళవారం ఉదయం ప్రమాదవశాత్తు ఈత చెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఎప్పటిలాగే లింగయ్య ఈత కల్లు చెట్టు ఉంచి దించేందుకు మల్యాల భీమన్న చెరువు కట్ట సమీపంలోని ఈత వనంలోని చెట్టు ఎక్కిన సమయంలో ప్రమాదవశాత్తు ఆయన జారికింద పడగ నడుము, ఇతర చోట్ల తీవ్రంగా గాయపడగా స్థానిక గీత కార్మికులు అతన్ని జిల్లా కేంద్రంలోని జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

## కోతుల బెడద నివారణకు ఆయిల్ ఫామ్ సాగే బాగు...!!!

*మల్యాల, ప్రభాత వార్త:*

రైతులు పండించే పంటలకు కోతుల బెడద తీవ్రంగా ఉంటుందని, ఇందుకోసం ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగుకు రైతుల దృష్టి సారించాలని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ కోరారు.



మంగళవారం ఆయన మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్, డ్రమ్స్ సీడర్‌తో పంటల సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఆయిల్ సాగు చేసే రైతులకు పెద్ద ఎత్తున సబ్సిడీతో ప్రోత్సహిస్తుందని రైతులు ఈ పంటల సాగుపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్ర దీపక్‌తో పాటు ఏఈఓ మంజుల, తకలపల్లి సర్పంచ్ గొడుగు కుమారస్వామి, సింగిల్ విండో చైర్మన్ ముదిగంటి మధుకర్ రెడ్డి, రైతులు అంజిరెడ్డి, గంగారెడ్డి, భూమన్న, రమేష్, హనుమయ్య, జనార్ధన్, అశోక్, సింగిల్ విండో సీఈవో మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్‌ని సన్మానం చేసిన పాలకవర్గం గ్రామ ప్రజలు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు అందరూ కలిసి సర్పంచ్ పిట్టల సరిత రవి కుమార్ ను



సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తున్నందుకు, గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేసినందుకు గాను వారు సన్మానం చేశారు. అనంతరం సర్పంచ్ పిట్టల సరిత రవి కుమార్ మాట్లాడుతూ... మీ అందరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తారని వారు అన్నారు. నన్ను సన్మానించిన వారందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్, ఉప సర్పంచ్ వేల్పుల సరోజన ఐలయ్య, వార్డు మెంబర్లు యాదగిరి స్వామి, ఆది శ్రీలత యాదగిరి, రంజీత్ కుమార్, కో ఆప్షన్ మెంబర్లు చిక్కుడు కొమురయ్య, గంగుల పుష్పలత రాజు, కనకయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యాచకులు భక్తులకు ఇబ్బంది కల్పించవద్దు

*మల్యాల, ప్రభాత వార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంకు నిత్యం వేలాదిగా వచ్చే భక్తులకు యాచకుల వల్ల ఇబ్బంది కలగకుండా అధికారులు, పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఔట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, ఆలయ సూపరిండెంట్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొండ పైన ఉన్న యాచకులను అక్కడ భక్తులకు అసౌకర్యం కలగకుండా వారిని పై జంక్షన్‌లో గల మొదటి చెక్ పోస్ట్ సమీపంలో స్థలంకు తరలించారు. కాగా యాచకులకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.



# కేసీఆర్‌కు మూడింది, వచ్చేది బీజేపీ సర్కారే

**- ఈ జనాలను చూసి కేసీఆర్ ఫుల్‌బాటిల్ తాగుతడు**
**- ఇక్కడకు రావాలంటే వీసా తీసుకోవాలా...?**
**- భైంసా అల్లర్ల బాధితులపై కేసులు ఎత్తివేస్తాం.. ఉద్యోగాలిస్తాం...**
**- 5 లక్షల కోట్ల అప్పులుచేసిన కేసీఆర్ సాధించిందేమిటి..?**
**- బీజేపీ అధికారంలోకి వస్తే అందరికీ నాణ్యమైన విద్యా, వైద్యం ఉచితం**
**- భైంసా బహిరంగ సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా 5వ విడత మహాపాదయాత్ర బహిరంగ సభను భైంసాకు మూడు కిలోమీటర్ల దూరంలో మంగళవారం రోజు నిర్వహించారు. కేసీఆర్‌కు మూడిందని.. వచ్చేది బీజేపీ సర్కారే అని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్ పేర్కొన్నారు. భైంసా సమీపంలో జరిగిన బహిరంగ సభలో బండిసంజయ్ మాట్లాడుతూ వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, బీజేపీ అధికారంలోకి రాగానే భైంసా పేరును మైసాగా మారుస్తామని ప్రకటించారు. భైంసాలో



బాధితులపై పెట్టిన కేసులన్నీ ఎత్తివేస్తామని, ఉద్యోగాలు కూడా ఇప్పిస్తామన్నారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఉచితంగా నాణ్యమైన విద్యా, వైద్యం అందించడంతోపాటు నిలువనీడ లేని వాళ్లందరికీ పక్కా ఇండ్లు కట్టిస్తామని అన్నారు. పంటనష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామన్నారు. మేము కోర్టును, చట్టాన్ని గౌరవిస్తామని స్పష్టం చేశారు. బహిరంగ సభలో 3 వేల కుర్చీలు వేస్తే పోలీసోళ్లు 144 సెక్షన్ పెట్టారని, ఇన్నివేల మంది వచ్చారని, మీ అందరినీ చూసి మాలో జోష్ పెరుగుతోందని ఇక్కడికి వచ్చానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 5 లక్షల కోట్ల అప్పులు చేసి ఒక్కో వ్యక్తిపై 1.2 లక్షల అప్పు మోపిండన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇక ఇంటికి పంపాల్సిన సమయం ఆసన్న దమైందన్నారు. ఈటెల రాజేంధర్ మాట్లాడుతూ ఇకపై తెలంగాణలో ఎక్కడ ఎన్నికలు జరిగినా కాషాయ జెండా రెపరెప లాడించాలన్నారు. బీజేపీ ఏర్పడ్డాక భైంసాను దత్తతత తీసుకుంటా మన్నారు. ఇయాళ నీ ప్రభుత్వం ఉంది.. రేపు రాబోయేది మా ప్రభుత్వ మేనని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే మనోళ్లగురించి ఆలోచిస్తా.. మీకోసమే కష్టపడు తున్నా మని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడేందుకే కష్టప డుతున్నామని తెలిపారు. భైంసా అంటేనే కేసీఆర్‌కు భయం అని.. ఇక్కడ నిర్వహించిన



బహిరంగ సభకు వచ్చిన జనంను చూసి కేసీఆర్ ఫుల్‌బాటిల్ తాగుతడని ఎద్దేవచేశారు. ఈ కార్యక్రమంలో బండిసంజయ్‌తోపాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేంధర్, పాదయాత్ర ప్రముఖ్ డాక్టర్ జి.మనోహర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ప్రేమేంధర్‌రెడ్డి, దుగ్యాల ప్రదీఫ్ కుమార్, శృతి, మాజీ ఎంపి రాథోడ్ రమేష్, పాదయాత్ర సహ ప్రముఖ్ టి.వీరేంధర్ గౌడ్, జిట్టా బాలక్రిష్ణారెడ్డి, కుమ్మరి శంకర్, జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, జిల్లా నేతలు రామారావు పటేల్, బోస్లే మోహన్‌రావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాలు ఉంటే కోర్టులో పరిష్కరించుకోవాలి

**- దాడులకు పాల్పడితే కఠిన చర్యలు**
**- పత్రికా సమావేశంలో డిఎస్‌పీ జీవన్‌రెడ్డి**

*లక్ష్మణచాంద, ప్రభాతవార్త :*

భూ తగాదాలు ఉంటే కోర్టులో పరిష్కరించుకోవాలలే కాని దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రోజు మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డిఎస్‌పీ జీవన్‌రెడ్డి పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 24వ తేదిన పార్‌పెల్లి గ్రామంలో భూమి విషయంలో కుంచపు సాయన్న అతని ఇద్దరు కొడుకులు కుంచపు వెంకట రమణ మరొక మైనర్ బాలుడు, అతని భార్య కుంచపు కళ కలిసి పథకం ప్రకారం గొడవపెట్టి, అదే గ్రామానికి చెందిన శివరాత్రి మహేష్ అనే వ్యక్తిపై దాడి చేసి అమానుషంగా హత్య చేయడం జరిగింది. అనంతరం నింధితులు పారిపోయారు. మృతుని అన్న వదిన శివరాత్రి స్వప్న ఫిర్యాదు మేరకు గాలింపు



చర్యలు చేపట్టి నింధితులను ఎస్సై రాహుల్ గైక్వాడ్, సిఐ రామ్ నర్సింహారెడ్డి బృంధం చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది. నింధితుల నుంచి 4 మొబైల్ ఫోన్‌లు, ఒక పోక కత్తి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి ఎస్సై, సీఐ, పోలీసు సిబ్బందిని అభినందించారు. భూ తగాదాలు ఉంటే కోర్టులో పరిష్కరించుకోవాలి అని తెలిపారు. వ్యక్తిగత దాడులు, హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సై రాహుల్ గైక్వాడ్, పోలీసు సిబ్బంది సునీల్, భరత్, సాయికుమార్, నరేష్, భీమన్న, గణేష్, కిరణ్, అశోక్, వనితలు పాల్గొన్నారు. వారిని డిఎస్‌పీ ప్రత్యేకంగా అభినందించారు.

## భూతగాదాలు ఉంటే కోర్టులో పరిష్కరించుకోవాలి

**దాడులకు పాల్పడితే కఠిన చర్యలు**
**విలేకరుల సమావేశంలో డీఎస్పి జీవన్‌రెడ్డి**

*లక్ష్మణచందా,ప్రభాతవార్త :*

మండలంలోని స్తానిక పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం వివరాల్లోకి వెళ్తే... ఈనెల 24వ తేదీన మండలంలోని పార్‌పెల్లి గ్రామంలో భూమి విషయంలో కుంచపు సాయన్న అతని ఇద్దరు



కొడుకులు కుంచపు వెంకట రమణ మరొక మైనర్ బాలుడు, అతని భార్య కుంచపు కళ కలిసి పథకం ప్రకారం గొడవ పెట్టి అదే గ్రామానికి చెందిన శివరాత్రి మహేష్ అనే వ్యక్తిపై దాడిచేసి అమానుషంగా హత్య చేయడం జరిగింది. అనంతరం నిందితులు పారిపోయారు. మృతుని అన్న వదిన శివరాత్రి స్వప్న ఫిర్యాదు మేరకు గాలింపు చర్యలు చేపట్టి నిందితుల నుండి 4 మొబైల్ ఫోన్‌లు, ఒక పోక కత్తి స్వాధీనం చేసుకున్నారు. భూ తగాదాలు ఉంటే కోర్టులో పరిష్కరించుకోవాలని తెలిపారు. వ్యక్తిగత దాడులు, హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాంనరసింహారెడ్డి, ఎస్ఐ రాహుల్ గైక్వాడ్, పోలీస్ సిబ్బంది సునిల్, భరత్, సాయికుమార్, నరేష్, భీమన్న, గణేష్, కిరణ్, అశోక్, వనిత పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## ఖానాపూర్‌లో దివ్యాంగులకు బస్‌పాస్‌లు

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ఈనెల 30న బుధవారం రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అర్హులైన దివ్యాంగులకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణంలో 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు అందిస్తున్నట్లు నిర్మల్‌డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. అభ్యర్థులు సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధాకర్‌కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్టుసైజ్ ఫోటో, రూ.50 తీసుకుని ఖానాపూర్ బస్టాండ్‌కు తీసుకువస్తే ఈ పాస్ పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్డు ఒక సంవత్సరం పాటు చెల్లుబాటు అవుతుందని, ఈమేళా బుధ, గురువారాలు రెండు రోజులు ఖానాపూర్ బస్టాండ్‌లో నిర్వహిస్తామని, ఖానాపూర్ పట్టణ, పరిసర ప్రాంత దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ సాయన్న తెలిపారు.

## అడ్వాన్స్ టెక్నాలజీ గేట్స్ లిఫ్టింగ్ పరికరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రేఖానాయక్

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



కడెం ప్రాజెక్టుకఉ గత కొద్ది రోజుల క్రిందట వచ్చిన భారీ వరదకు తట్టుకోలేక వరదగేట్లు త్వరగా పైకి ఎత్తలేని సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ప్రజలు భయాందోళనకు గురైన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఎమ్మెల్య ఆజ్మీర రేఖాశ్యాంనాయక్ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లగా సిఎం కేసీఆర్ స్పందిస్తూ వెంటనే అడ్వాన్స్ టెక్నాలజీ గేట్స్ లిఫ్టింగ్ మిషన్స్ మంజూరు చేశారు. నేడు కడెం ప్రాజెక్టుకు చేరుకున్న మిషన్స్‌ను ఎమ్మెల్యే రేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా వరద ప్రభావం కిందటి సారి ఎక్కువ రావడం వల్ల కొంత ప్రమాదం ఉన్నప్పటికీ ప్రాజెక్టు దేవుడిదయ వల్ల కాపాడుకున్నాం అని, మళ్లీ ఎంతటి వరద ప్రభావం వచ్చిన తట్టుకునేలా అడ్వాన్స్ టెక్నాలజీ పరికరాలను సీఎం కేసీఆర్ మంజూరు చేశారని అన్నారు. ఈ పరికరాలు వరద ప్రభావం ఎక్కువ వచ్చినప్పుడు ముందుగానే అలారం వస్తుందని వీటి ద్వారా ప్రాజెక్టు తలుపులను 5 నిమిషాలలో పైకి తెరవవచ్చని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఆమె ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పెద్ద బెల్లాల్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎల్ఎం మేళాలో పెంబి ఉపాధ్యాయుల ప్రతిభ

*పెంబి,ప్రభాతవార్త :*

ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మండల నోడల్ అధికారులకు నవంబర్ 28,29వ తేదీలలో నిర్మల్‌లోని వశిష్ట డిగ్రీ కళాశాలలో రిప్రెషర్ శిక్షణ జరిగింది.



ఇందులో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి డీఎల్ఎం మేళాలో పెంబి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులు తాము తయారు చేసిన బోధనోపకరణలను ప్రదర్శించారు. ఈ మేళాలో ఉపాధ్యాయులు జయశ్రీ, అన్వేషిత, రాజమణి,సీహెచ్ రాజమణి, రాజన్న,ప్రశాంత్,సురేష్,రాజేశ్వర్లు పాల్గొని ప్రశంసా పత్రాలను పొందినట్లు తొలిమెట్టు మండల నోడల్ అధికారి జి.నర్సింహచారి తెలిపారు.

# రాష్ట్ర, జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

**- ప్రతి రిపోర్టర్‌కు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అందజేయాలి**

**- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు బేత రమేష్**



ఆదిలాబాద్, ప్రభాతవార్త: జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జనవరి 8,9,10 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలు, జాతీయ ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే (హెచ్ 143) జిల్లా అధ్యక్షులు బేత రమేశ్ కోరారు. మంగళవారం తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామ రైతు వేదిక భవనంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు బేత రమేశ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ మీడియా రూపాంతరం చెందడం వల్ల ప్రింట్ మీడియా పరిస్థితి క్రమంగా దిగజారుతోందన్నారు. మండల కేంద్రాల్లో పని చేస్తున్న జర్నలిస్టుల పరిస్థితి కూడా అగమ్య గోచరంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కలాలకు పదునే పెట్టి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు తమ హక్కుల సాధన కోసం ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉందన్నారు. నివాస స్థలాలతో పాటు జర్నలిస్టు హెల్త్ కార్డులు ఇతర సమస్యల పరిష్కారం అజెండాగా జనవరి 8వ తేదీ రాష్ట్ర మహాసభలు 8,9,10 తేదీల్లో మూడు రోజుల పాటు జరిగే జాతీయ ప్లీనరీ సభలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. రాజు మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి డిమాండ్లు పరిష్క రించు కోవాలన్నారు. అన్ని మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని, త్వరలోనే జిల్లా మహాసభలు నిర్వహించి జర్నలిస్టులు సమస్యలను ఎమ్మెల్యేలు, మంత్రి దృష్టికి తీసుకొద్దామన్నారు. ఈసందర్భంగా తాంసి, తలమడుగు మండలాలకు చెందిన జర్నలిస్టులు యూనియన్ సభ్యత్వాన్ని స్వీకరించారు. కొత్తగా ఎన్నికైన తలమడుగు మండల అధ్యక్షులు ఎన్ అశోక్, ప్రధాన కార్యదర్శి ఈ శివకృష్ణలను సన్మానించారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అన్వర్, నాయకులు రవికాంత్‌యాదవ్, కరుణ్‌రెడ్డి, రత్నాకర్, పోచ్చారెడ్డి, వీరేష్, సంజీవ్, అశోక్, ఆశారెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ వార్త

## నేడు సిరికొండలో దివ్యాంగుల బస్‌పాస్ మేళా

సిరికొండ, ప్రభాతవార్త: మండలంలోని ఈనెల30న సిరికొండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దివ్యాంగుల బస్ పాస్ మేళా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుధా పరిమళ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మండల అధికారి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుంచి 3గంటల వరకు బస్సు పాస్ ఇస్తామన్నారు. అన్ని ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక పాస్ పోర్టు సైజ్ ఫొటో తీసుకురావాలన్నారు. మండలానికి చెందిన అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని మండల అధికారి సురేష్ తెలిపారు.

## రోడ్డు వేయకపోతే వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తాం

సిరికొండ, ప్రభాతవార్త:



బీటీ రోడ్డును వెంటనే వేయాలని సిరికొండ మండలంలోని రిమ్మ గ్రామ పంచాయతీలో గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బీటీ రోడ్ వేయకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అనిల్, ఎంపీపీ అమృత్ పటేల్, శంకర్, గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన అనుపటి పోతారెడ్డి మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈయన వెంట రమేశ్‌రెడ్డి, బ్రహ్మం, వెంకట్‌రెడ్డి, బత్తుల రాము, తరుణ్, శ్రావణ్, సుద్దాల సాయి, జగన్, మురళీ, వంశీ, సుకుమార్, అరవింద్ ఉన్నారు.

## దివ్యాంగులకు బస్ పాసులు అందజేత

నేరడిగొండ,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద మండలంలోని దివ్యాంగులకు బస్సు పాస్‌లను ఆర్టీసీ సిబ్బంది పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సూపరింటెండెంట్ చక్రపాణి, ఆర్టీసీ సిబ్బంది వికలాంగులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ అసోసియేషన్‌లో మెరిసిన మండల వాసి

లక్ష్మణచందా,ప్రభాతవార్త :



అథ్లెటిక్స్ అసోసియేష్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అంతర్‌జిల్లా పరుగుపందెం పోటీల్లో లక్ష్మణచందా మండల కేంద్రానికి చెందిన మెతుకు అభినయ 9వ తరగతి జాతీయ స్థాయి పోటీలక ఎంపికైంది. సోమవారం జిఆల్ల కేంద్రంలో నిర్వహించిన 600 మీటర్ల పరుగుపందెం పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచింది. భీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన నుంది. 8వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయిలో జరుగుతున్న పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ రవీందర్, శ్యాముల్ రిటైర్డ్ పీఈటి వి.ప్రసాద్, సత్యనారాయణ, తదితర పీఈటిలు అభినందించారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**ఒకరిపై కేసు నమోదు**

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :



చింతలమానేపల్లి మండల కేంద్రం మీదుగా అక్రమంగా మద్యం మహారాష్ట్ర తరలిస్తున్నారన్న సమాచారంతో రవీంద్రనగర్ వైన్స్ యజమాని జాటోత్ సోమేష్ (టీఎస్20సి7047) కారును వెంబడించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వగా ఇంచార్జి హెడ్‌కానిస్టేబుల్ సంతోష్ పోలీస్‌స్టేషన్ సమీపంలో కారును ఆపి తనిఖీ చేయగా కారులో మద్యం లభించినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. పట్టుబడ్డ మద్యం విలువ రూ. 97,420 ఉంటుందని కారును సీజ్‌చేసి అక్రమంగా మద్యం తరలిస్తున్న కార్తిక్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఈనెల 30న మండల సర్వసభ్య సమావేశం

నేరడిగొండ, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో ఈనెల 30న మండల సర్వ సభ్య సమావేశాన్ని ఉదయం 11.30గంటలకు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ శోభన ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

## డిగ్రీ కళాశాలలో విస్తృతోపన్యాసం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మంగళవారం వ్యక్తిత్వంపై విస్తృత ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అప్పాల చక్రధారి హాజరై సాహిత్యం, వ్యక్తిత్వం అనే అంశంపై ప్రసంగించారు. జీవితంపై విద్యార్థులకు వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. జీవన నేపథ్యంలో తాత్వాక అవగాహన కల్పిస్తూ కె.మచ్చేందర్ జీవిత విశేషాలు సమస్యలు వచ్చినప్పుడు ఎలా స్పందించాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె.భీంరావు, తెలుగు విభాగం అధిపతి నర్సయ్య, డా.ఎల్మల రంజిత్ కుమార్, పిజి రెడ్డి, రవికుమార్, అతిక్ బేగం, నాగేశ్వర్, రవీంధర్, అజయ్, రమాకాంత్, సరితారాణి, రజిత, డా.శంకర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో టూరిజం అభివృద్ధికి కృషి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏకో టూరిజం అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు జడ్పి చైర్మన్ కోవలక్ష్మి పేర్కొన్నారు.మంగళవారం చింతలమాదర జలపాతం నిర్వహణలో ఖర్చులు పోగా మిగిలిన మొత్తాన్ని జిల్లా అటవీశాఖ అధికారి ధినేష్‌కుమార్, ఎమ్మెల్యే ఆత్రం సక్కులతో కలిసి నిర్వహణ గ్రామాలకు సంబంధించిన ఆరుగురు వ్యక్తులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సహజ వనరులు అధికంగా ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకునే దిశంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. తిర్యాణి మండలంలోని చింతలమాదర జలపాతం నిర్వహణలో 1.90 లక్షల వరకు ఆదాయం వచ్చిందని వాటిలో ఖర్చులు పోను మిగిలిన మొత్తం రూ. 1.04లక్షలను జలపాతంను నిర్వహించిన వ్యక్తులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలిబిన్‌అహ్మద్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కల్లెడ మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :




కల్లెడ మాజీ సర్పంచ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ సత్య నారాయణరావు అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని వారి స్వగృహం జగిత్యాలలో కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## రిటైర్డ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భౌతికదేహానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాళులు

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ కందుకూరి లక్ష్మీనారాయణ మృతి చెందగా,వారి భౌతిక దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు.వారి వెంట అడ్వకేట్ సురేందర్ ఉన్నారు.

## ప్రైవేట్ ల్యాబ్‌టెక్నీషియన్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని ఈద్గా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ కార్యాలయాన్ని మంగళవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల భవనంలో జిల్లా ప్రైవేట్ మెడికల్ అండ్ ల్యాబ్ టెక్నీషియన్ జిల్లా అధ్యక్షుడు చునర్కర్ మహేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ దశరథం, ఐఎంఏ మెంబర్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డ్రగ్ అసోసియేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరి ప్రవీర్ మండల్, ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మార్కెండేయా కళాశాల ప్రిన్సిపల్ వసంతలక్ష్మి, అధ్యాపకురాలు సుమలత, శ్రీనివాస్, ప్రైవేట్ ల్యాబ్‌టెక్నీషియన్ అసోసియేషన్ కమిటి సభ్యుడు కార్యదర్శి ఎం.మహేందర్, కోశాధికారి జి. కార్తిక్, ఉపాధ్యాక్షులు నసీరుద్దీన్, ప్రసాద్, చందు, కార్యదర్శి తపస్‌రాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ దశరథం మాట్లాడుతూ ప్రైవేటు ల్యాబ్‌టెక్నీషియన్‌లు తమ వృత్తిలో ప్రభుత్వ నియమనిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ దశరథం అన్నారు.ఆధునిక కాలంలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఎప్పటికప్పుడు మెలుకువలు చేర్చుకుని వృత్తిలో నియమ నిబంధులు పాటిస్తూ ముందు సాగాలని అన్నారు. ప్రైవేటు ల్యాబ్‌టెక్నీషియన్‌లు కలిసి కట్టుగా ఉండి అసోసియేషన్‌ను మరింత అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్రైవేట్ మెడికల్ అండ్ ల్యాబ్ టెక్నీషియన్ జిల్లా అధ్యక్షుడు చునర్కర్ మహేష్ మాట్లాడుతూ రోగ నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ ముఖ్యపాత్రం ఉంటుందని అన్నారు. అదే విధంగా ల్యాబ్ టెక్నీషియన్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని అన్నారు.

## బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో మంగళవారం వృద్ధ రాలు ఆవుదుర్తి గురువమ్మ (66) ఇంటి ముం దున్న మంచినీటి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.ఆమె భర్త చూసి వెంటనే ఇరుగుపొరుగు వారితో బావిలో నుండి బయటకు తీసి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.వృద్ధురాలు గత కొంతకాలంగా మతిస్థిమితం లేక మందులు వాడుతుందని,మతిస్థిమితం లేకనే ఆత్మహత్యకు పాల్పడిందని భర్త ఆవుదుర్తి రాజేశం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన వెల్మ సంక్షేమ మండలి నూతన అధ్యక్షులు వెంకటేశ్వరరావు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెలమ సంక్షేమ మండలి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన వై.వెంకటేశ్వరరావు మంగళ వారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలువగా శుభాకాంక్షలు తెలిపి అభినందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీస్పెషాలిటి ఆసుపత్రిలో డాక్టర్ కొత్తపల్లి వెంకట లక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటి వ్యవస్థాపకులు, బీజేపీ కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన వచ్చినట్లు డాక్టర్ కొత్తపల్లి అనిత తెలిపారు. ఈ శిబిరంలో 36 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో 16 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. కంటి ఆపరేషన్‌లు అవసరమున్న వారికి లయన్స్‌క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ప్రతీ మంగళవారం నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్టు వసీ, గోపి పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ జిల్లా కార్యవర్గం ఎన్నిక

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పీడీఎస్‌యూ జిల్లా కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ యూనియన్ నాయకులు తెలిపారు. ఆసిఫాబాద్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పీడీఎస్‌యూ 19వ జిల్లా మహాసభల్లో ఈ నూతన కమిటిని ఎన్నుకున్నట్లు తెలిపారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడిగా కళ్యాణ్, కార్యదర్శి తిరుపతి, ఉపాధ్యాక్షులుగా రమ్య,అజయ్,సహాయ కార్యదర్శిగా నితిన్,వైష్ణవి, కోశాధికారిగా ప్రదీప్,కమిటి సభ్యులుగా భీంరావు, రాజేష్,ప్రవీణ్,విలాస్, ఇందుమతి, రమేష్,పవన్‌తో పాటు ఒక కోఆప్షన్‌తో కలిపి మొత్తం 15 మందితో జిల్లా కమిటిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

## వెల్గటూర్‌లో ఘనంగా దీక్షా దివాస్

వెల్గటూర్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆమరణ దీక్ష చేసి నేటికి 13 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెరాస పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెరాస నేతలు అమరవీరులకు నివాళులర్పించి,ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసిఆర్ చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందని కొనియాడారు.కేంద్ర ప్రభుత్వానికి ఎదురెళ్లి,దీక్ష దివాస్ వెనుదిరుగకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో తెరాస పట్టణ అధ్యక్షుడు రంగు తిరుపతి,మండల తెరాస పార్టీ అధ్యక్షుడు చల్లూరి రామచంద్రంగౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,గోళి రత్నాకర్,పొడేటి రవి,బి.రామస్వామి, పొడేటి సతీష్,కునమల్ల లింగయ్య,బోడకుంటి రమేష్,పెద్దూరి భరత్,కనపర్తి సుధాకర్‌రావు,ధ్యావనపల్లి రాజయ్య,కుమ్మరి వెంకటేష్,నైనాల అజయ్,ఎర్రోళ్ల మహేష్,మెరుగు అశోక్,కొప్పుల రవీంధర్,తొగిటి ప్రభాకర్,పర్వకోటయ్య,బనేష్,శ్రీకాంత్,జాన్,తాళ్లపల్లి సత్యనారాయణ,గౌరు సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యార్థులకు సన్మానం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఆసిఫాబాద్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో వివిధ విభాగాల్లో ప్రథమ బహుమతి పొందిన నవిత,సాద్వీక,సాహితి,కృష్ణవేణి, శిరీష,మహిమ ప్రసన్న,కృష్ణలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికైన విద్యార్థులు డిసెంబర్ 5 నుండి 8 వరకు జరగనున్న పోటీల్లో జిల్లా తరపున పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ ప్రేమ్‌కుమార్, వైస్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ,సభ్యులు తిరుమల, లావణ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

దహెగాం,ప్రభాతవార్త :




దహెగాం మండలంలోని కర్జి గ్రామంలో మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దహెగాంశాఖ బ్రాంచ్ నాబార్డ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాజాత బృందం మ్యాజిక్ షో, ఆట పాటలద్వారా ప్రజలకు బ్యాంక్ సేవల గురించి అవగాహన కల్పించారు. డిజిటల్ లావాదేవీలు, వ్యవసాయ మహిళా సంఘాల రుణాలు, ఇతర రుణాల సదుపాయాల గురించి ప్రధాన మంత్రి జీవనజ్యోతి పథకం, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన, అటల్ భీమా పెన్షన్ యోజన పథకాల గురించి గ్రామ ప్రజలకు తెలియజేశారు. సైబర్ నేరాలు, డిజిటల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏటీఎం పిన్ నెంబర్, ఓటీపిల గురించి ఎవరికి చెప్పకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ నవీన్‌కుమార్, గ్రామ సర్పంచ్ సంజీవ్, ఉప సర్పంచ్ దామోదర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా సుబ్రమణ్య షష్టి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



సుబ్రమణ్యం షష్టిని పురస్కరించుకుని మంగళవారం మంథని పట్టణంలోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలోని శ్రీ సుబ్రమణ్యస్వామి దేవాలయంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. సుబ్రమణ్యం షష్టి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పాలతో అభిషేకం చేస్తే కుజదోషంతో పాటు కాలసర్పదోషాలు, కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక ఏరా ్వట్లు చేశారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో భక్తులతో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## జాతీయ సంఘాల వైఖరి అత్యంత హీనం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి 11వ వేతన ఒప్పందంలో జాతీయ సంఘాల వైఖరి అత్యంత హీనంగా మారి కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా మారిందని సింగరేణి కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోల్ ఇండియా వేతన ఒప్పందంలో కార్మికులకు లాభదాయకమైన వేతన ఒప్పందం జరిగితేనే సింగరేణిలో వారి మనుగడ కొనసాగుతుందని, లేని పక్షంలో దక్షిణ భారత దేశంలో ఏకైక బొగ్గు గనులు కలిగిన తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కార్మికులు జాతీయ కార్మిక సంఘాలను విశ్వసించరని తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం లబ్ధిదారుడు ముత్యాల సంతోష్‌కు సిఎం ఆర్ఎఫ్ నుంచి మంజూరు అయిన 44వేల రూపాయల చెక్కును టిఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మండల తెరాసా అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, సర్పంచ్ బొల్లెపల్లి శంకర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, వార్డు సభ్యులు బండ రాజలింగు, పడాల మల్లేష్, బొల్లంపల్లి సంతోష్ గౌడ్, గ్రామ అధ్యక్షులు పోలుదాసరి వినోద్, నాయకులు అబ్బిడి సంతోష్ రెడ్డి, దేవునూరి చంద్రమౌళి తదితరులున్నారు.

## జగిత్యాలలో రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ధర్మపురి పుణ్య స్నానాలకు వెళ్తూ ఆటో బోల్తాపడిన సంఘ టనలో గాయపడిన బాధితులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామ ర్శించారు. జగి త్యాల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నా బాధితులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించి, ప్రమాద సంఘటనపై ఆరా తీశారు.ప్రమాదకరమైన మూల మలుపు వద్ద రోడ్డును మరింత వెడల్పు చేసి,ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జీవన్‌రెడ్డి అన్నారు.

# ఘనంగా ప్రారంభమైన దత్తాత్రేయ జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త

దత్తాత్రేయస్వామి జయంతి వేడుకలు మంగళవారం మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయస్వామి దేవాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. దత్తాత్రేయ జయంతి వేడుకలు షష్టితిథి నుండి పౌర్ణమి వరకు ఈ నవరాత్రి వేడుకలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రతిరోజు భక్తులు పూజలు, భజనలను నిర్వహిస్తారు. ప్రజలను సుభిక్షంగా ఉంచటానికి యోగాభ్యాసాన్ని అభివృద్ధి పర్చుటకోరకై అవత రించిన అవతారమే దత్తాత్రేయుని అవతారంగా భావిస్తారు. మార్గశుద్ధపౌర్ణమి రోజున శ్రీ దత్తాత్రేయస్వామి జన్మదినం కావటంతో



ఈ క్రమంలో పిఠాపురంలోని శ్రీపాదశ్రీ వల్లభునిగా, కరంజాలో శ్రీ నరసింహాసరస్వతిగా, శ్రీషిర్డిలో శ్రీసాయినాథునిగా అవతరించి జనులకు సుఖసంపదలను ప్రసాదిస్తున్నారు. నవరాత్రుల సందర్భ ంగా దేవాలయంలో ప్రతిరోజు రాత్రి 7నుండి 10గంటల వరకు భజన కార్యక్రమంతో పాటు అదే విధంగా తొమ్మిది రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. నవరాత్రుల ఉత్స వాల అనంతరం అష్టమి తిథి రోజున శ్రీ అనగా దేవి వ్రత కార ్యక్రమాన్ని దేవాలయంలో ఘనంగా నిర్వహిస్తామని ఆలయ పూజారి కొల్లారపు వెంకటరాజం తెలిపారు. దత్తాత్రేయ నవరాత్రి వేడుకలను పట్టణంలోని భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## 25 వసంతాల జ్యోతిష్మతికి రథసారధి జువ్వాడీ సాగర్ రావుకి అభినందనల వెల్లువ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



అనేక మైలురాళ్ళనందుకొని వేలాది మంది విద్యార్థులకు వెలుగు దివ్వెగా నిలిచిన జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల 25 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాల రథసారధి దళపతి అయిన జువ్వాడీ సాగర్ రావుకు అభినందన వెల్లువ కొనసాగుతోంది. కళాశాలలో 9 సంవత్స రాలు పనిచేసిన మాజీ అధ్యాపకుడు 14వ డివిజన్ టిఆర్ఎస్ బిసి విభాగం అధ్యక్షులు వి. నరీన్ కాంత్ గౌడ్ తన అభిమానాన్ని చాటుకుంటూ పుష్పగుచ్ఛమిచ్చి అభినందిస్తూ శాలువా కప్పి సన్మానిస్తూ చైర్మన్ జువ్వాడి సాగర్ రావు ఫోటోఫ్రేమ్‌ను జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ కాంత్ గౌడ్ మాట్లాడుతూ.... కళాశాల చైర్మన్ ఒక మహోన్నత వ్యక్తి అని, మంచి దార్శనికుడు, క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష కలిగినవాడని కొనియాడారు. ఒక మహర్షిలా శ్రమించి జ్యోతిష్మతి విద్యా సామ్రాజ్యాన్ని స్థాపించి 25 సంవత్స రాలు విజయవంతంగా నడిపిస్తూ కరీంనగర్ జిల్లా ప్రజల విద్యాదాహార్తిని తీరుస్తున్నడని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కళాశాల చైర్మన్ జువ్వాడీ సాగర్ రావు మాట్లాడుతూ... నాక్ ఏ గ్రేడ్, ఎన్‌బిఏ సాధించి త్వరలో అటానమస్ స్టేటస్ రానున్నదని తెలుపుతూ పూర్వ అధ్యాపకులు, శ్రేయోభిలాషులు మరిచిపోకుండా అభినందించడం తన బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ దావా శ్రీనివాస్, విశ్వ ప్రకాష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్ ఆర్. వెంకటేశ్వర రావులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బొద్దుల లక్ష్మణ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఆపదలో ఉన్నవారిని మానవత్వంతో ఆదుకొని వారికి ఆర్థిక సహాయం చేయడానికి జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ ముందు ఉంటాడు.జూలపల్లి మండలం వాడకాపూర్ గ్రామంలోని కనగట్ల అంజయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబ కావడంతో తెరాస నాయకుడు జెట్టి సతీష్ ద్వారా సమాచారం తెలుసుకున్న బొద్దుల లక్ష్మణ్ వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించాడు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహంకాళి తిరుపతి,కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల్ల కాంతయ్య, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జెట్టి సతీష్, ముదిరాజ్ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు కనకట్ల స్వామి, ముదిరాజ్ సంఘం డైరెక్టర్లు జెట్టి రాజయ్య,జెట్టి వెంకటేశ్వం,శివాలయం సభ్యులు టిఆర్ఎస్ నాయకులు స్వామి లచ్చయ్య, రాజయ్య, సాయినాథులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో భక్తుల సందడి

### స్వామివారికి ఘనంగా క్షీరాభిషేకం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పట్టణం లోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో స్వామి వారి జన్మదినం సుబ్రహ్మణ్య షష్టి పురస్కరించుకొని స్వామి వారికి భక్తుల క్షీరాభిషేకం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విశేషంగా అభిషేక కార్యక్రమం (క్షీరాభిషేకం కార్యక్రమం)జరిగింది.ఈ పర్యాయము సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా స్వామివారికి నేరుగా అభిషేక జలము స్వామివారిని అభిషేకించే విధంగా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు,పట్టభద్రుల ఎమ్మెల్సీ శాసనమండలి సభ్యులు టి.జీవన్‌రెడ్డి,జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్,మాజీ పురపాలక సంఘ అధ్యక్షులు గిరినాగభూషణం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డిలు,తదితరులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమము ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థుల క్షేత్ర సందర్శన

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం గుట్ట ప్రక్కన,శివనగర్ కాలనీలో ఉన్న శివ గాయత్రి అనాథ వృద్ధశ్రమమునకు ప్రభుత్వ నర్సింగ్ విద్యార్థుల శిక్షణ,క్షేత్ర పర్యటనలో భాగంగా జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ బండ విద్యావతి ఆశ్రమ నిర్వహకులు సూరజ్ శివ్‌కుమార్‌కు ముందస్తు సమాచారం ఇచ్చి 2022 నవంబర్ 29 నాడున ప్రిన్సిపల్ అనుమతితో టి.సునిత,ఐ.పద్మలతల ఆధ్వర్యంలో 3వ సంవత్సరమునకు చెందిన 50 మంది విద్యార్థులతో ఆశ్రమును సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వృద్ధులకు శిక్షణ నిస్తూ ఆశ్రమ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని,ప్రతిరోజు స్నానం చేయాలని,ఉదాహరణలతో సహా ఆరోగ్య సూచనలు కల్పించారు.వారికి పరిశుభ్రతలు పాటించుట వలన మానసిక ప్రశాంతత పొందుతారని తెలుపుతూ,మేమున్నామనే భరోసా ఇచ్చి,వారికి తోచినంత ఆర్థిక సాయం కూడా అందించారు.మానవ సేవయే మాధవ సేవా అనే నినాదాన్ని నమ్మి వృద్ధులకు మందులు,పండ్లు ,స్నాక్స్ అందించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సూరజ్,శివశంకర్ లావణ్య,సునిత,ఎనుగుర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు - మనబడి తో రూపురేఖలు మారుతున్నాయి

- చీర్లవంచ పాఠశాలలో మన ఊరు మనబడి పనులను పరిశీలించిన మంత్రి కేటీఆర్



**వేములవాడ, ప్రభాతవార్త :** మన ఊరు మనబడి కార్యక్రమంతో ప్రభుత్వ రూపురేఖలు మారుతున్నాయని రాష్ట్ర మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం సాయంత్రం మంత్రి కేటీఆర్ వేములవాడ మండలం అగ్రహారం, చీర్లవంచ, ఆర్అండ్ ఆర్ కాలనీలోని మండల పరిషత్, జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను పరిశీలించారు. జిల్లా విద్యాధికారి ధనాలకోట రాధాకిషన్ పాఠశాలలో చేపట్టిన పనులను మంత్రికి వివరించారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద రూ.40.91 లక్షలతో జడ్పీహెచ్ఎస్‌లో, రూ.27.27 లక్షలతో ఎంపీపీఎస్‌లో పనులు చేపట్టామని తెలిపారు. ఎలక్ట్రిసిటీ, కిచెన్ షెడ్, ప్రహరీ, సంప్, ఫ్యాన్లు, పేయింటింగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎంపీపీఎస్‌లో చాలా వరకు పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఎంపీపీఎస్‌లో పనులను పరిశీలించిన మంత్రి పనులు బాగున్నాయని కితాబునిచ్చారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకే తెలంగాణ ప్రభుత్వం మన ఊరు - మన బడి, మన బస్తి- మన బడి పథకాన్ని కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలో చదువుతోన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరుతో పాటు వారు తమ పాఠశాల విద్యను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు వసతులు కల్పిస్తుందన్నారు. జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద మొదటి విడత రూ.20 కోట్ల 38 లక్షల రూపాయలతో 172 ప్రభుత్వ పాఠశాలల్లో పనులు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, ఆర్డీవోలు టి.శ్రీనివాసరావు, పవన్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కరణ వాల్ పోస్టర్ అవిష్కరణ



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కిష్టయ్య వాల్ పోస్టర్‌ను మంత్రి కేటీఆర్ మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో అవిష్కరించారు. డిసెంబర్ 1న కిష్టయ్య సంస్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బిసి సంక్షేమ అధికార ప్రతినిధి పర్శహన్మండ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్, తెరాసజిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, కోడి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు అర్హులను గుర్తించి నిధులు కేటాయించాలి

- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** దళిత బంధు పథకంలో అర్హులను గుర్తించి నిధులు కేటాయించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారులు లబ్ధిదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళిత బంధు పథకం ద్వారా ఇప్పటి వరకు లబ్ది పొందని అర్హులను గుర్తించి నిధులు కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సతీష్ కుమార్, డిప్యూటి తహశీల్దార్ సమ్మయ్య, క్లస్టర్ అధికారులు డిఈ ప్రకాష్ రావు, ఫిషరీస్ ఏడి దేవేందర్, అగ్రికల్చర్ ఏడి రామారావు, డిసిఓ శ్రీమాల, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేయాలి

- మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేయాలనీ రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం నూతనంగా నిర్మిస్తున్న రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ తో కలసి, మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ గతంలో ఉన్న రోడ్లు భవనాల శాఖ అతిథి గృహ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో, నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. భవన నిర్మాణ పనులను అన్ని హంగులతో జనవరిలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. 12 కోట్ల రూపాయలతో అత్యాధునిక టెక్నాలజీతో నూతనంగా రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం నిర్మిస్తున్నట్లు తెలిపారు. జనవరి నాటికి నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, రోడ్లు భవనాల శాఖ ఈఈ సాంబాశివరావు, ఏఈ రాజశేఖర్, నాయకులు చల్ల హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.





## బొగ్గు రవాణాపై సమీక్ష సమావేశం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** బొగ్గు రవాణాపై ఓసిపి 3 సిహెచ్‌పి, ఫేజ్ 2 సిహెచ్‌పి అధికారులతో సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎ.మనోహర్ మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షను నిర్వహించారు. సిహెచ్‌పిల నుంచి రైలు, రోడ్డు మార్గం ద్వారా బొగ్గు రవాణా చేస్తున్న వివరాలు, రోజు వారిగా లక్ష్యాలు, వార్షిక లక్ష్యాలను సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అందుకు సంబంధించిన ప్రణాళికలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాకృష్ణ రావు, ఆఫీషియేటింగ్ మేనేజర్ భారత్ కుమార్, ఎస్ఇసిహెచ్‌పి సదానందం, బేస్ వర్క్‌షాప్ ఇన్‌ఛార్జి రామకృష్ణ, ఫేజ్ 2 సిహెచ్‌పి జికె రెడ్డి తదితరులున్నారు.

# అర్హత గల ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి



- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అర్హత గల ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణతో కలిసి ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్, దివ్యాంగులు, జిల్లా సమాఖ్య సంఘం సభ్యులతో, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ డి.వెంకట మాధవ రావు, డిఆర్‌డిఓ శ్రీధర్, పిడి సునీత, డిడబ్ల్యూఓ రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య శాఖ సిబ్బంది, జిల్లా సమాఖ్య సభ్యులు, ట్రాన్స్ జెండర్ సెక్స్ వర్కర్స్, దివ్యాంగ సంఘ సభ్యులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ తదితరులున్నారు.

## ఇంక్రెడిబుల్ ఇండియా టూరిస్ట్ ఫెసిలిటేటర్, టూరిస్ట్ గైడ్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

- రాష్ట్ర టూరిజం కమీషనర్ సందీప్ కుమార్ సుల్తానియా

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఇంక్రెడిబుల్ ఇండియా టూరిస్ట్ గైడ్, టూరిస్ట్ ఫెసిలిటేటర్‌గా చేయాలనుకునే వారి నుంచి కేంద్ర పర్యాటక శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తోందని రాష్ట్ర టూరిజం కమీషనర్ సందీప్ కుమార్ సుల్తానియా ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికంగా ఉండే అభ్యర్థులు ఎవరైనా సంరక్షిత కట్టడాల్లో గైడ్‌గా పని చేయవచ్చునని, గైడ్‌గా పని చేసే వారికి హెరిటేజ్ అడ్వెంచర్స్ విభాగంలో గైడ్‌లకు శిక్షణ ఉంటుందని, ఇందుకోసం కేంద్ర పర్యాటక శాఖ నిర్వహించే ఆన్‌లైన్ పరీక్షలో అర్హత సాధించాలని, జూన్, డిసెంబర్‌లలో నిర్వహించే ఆన్‌లైన్ పరీక్షల కోసం నాన్ రీఫండబుల్ రెండు వేల రూపాయలు దరఖాస్తుతో చెల్లించాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్ పూర్తి చేసి 18 నుంచి 40 సంవత్సరాలు వయస్సు కలిగి, విద్యార్హతలు, స్థానిక ధ్రువీకరణ పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం ఐఐటీఎఫ్.జీ.ఓ.వి.ఇన్‌అనే వెబ్ సైట్‌లో ఇంక్రెడిబుల్ ఇండియా టూరిజం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని రాష్ట్ర టూరిజం కమీషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో రాణించి విజయం సాధించాలి

- అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మలేషియాలో జరిగే అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి రాణించి విజయం సాధించాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాకు చెందిన అథ్లెటిక్ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పథకాలు సాధించిన అనంతరం మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణను కలువగా, అథ్లెటిక్ క్రీడాకారులను అదనపు కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అదనపు కలెక్టర్ సన్మానించి డిసెంబర్ 3, 4 తేదీల్లో మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరుగు మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్ 2022 పోటీలలో సైతం గెలుపొందిఛాంపియన్ షిప్‌తో రావాలని ఆకాంక్షించారు.